జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 2 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 280 | వెల: రూ.5 | పేజీలు: 08

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమాంత - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## అమరావతి నిర్మాణం పూర్తయితే

# సినిమాలన్నీ ఏపీలోనే!

### "అమరావతికి చిక్కుముడులు వేశాడు జగన్..

### నేను వాటిని విప్పుదీసి ట్రాక్‌లో పెట్టాను

పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం"

- సినిమా ఇండస్ట్రీపై చంద్రబాబు హాట్ కామెంట్స్
- మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన చంద్రబాబు
- ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్
- అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వ్యాఖ్యలు
- ప్రస్తుతం హైదరాబాద్ సినిమాలకు హబ్ గా ఉందని వెల్లడి
- తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా
- ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సెలింగ్ చేస్తున్నానని వెల్లడి
- సమాజానికి హానికరమైన వారిని ఉపేక్షించబోమని స్పష్టీకరణ

**అమరావతి**

2024 చాలా హిస్టారికల్ ఇయర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. తాము అధికారంలోకి రాకముందు ప్రజలకు బాగా ఇబ్బంది కలిగిందని.. దీంతో జనం నచ్చిన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆరు నెలల్లో జనానికి ఒక హోప్ వచ్చిందన్నారు. తనకు నాలుగవ సారి సీఎం అయ్యాక కొత్త అనుభవం ఎదురైందన్నారు. ఎందుకంటే లోతుకు వెళ్ళే కొద్దీ ఇంకా లోతు తెలుస్తుందని తెలిపారు. అధికారులు అందరికీ చాలా వింత అనుభవాలు కలిగాయన్నారు. చాలామందిని లోతుగా ముంచేశారని విమర్శించారు. వ్యవస్థల విధ్వంసం జరిగాయన్నారు. ఫైనాన్స్ కమిషన్ డబ్బులు అన్ని డ్రా చేశారన్నారు. "అమరావతికి - మిగతా3లో



## రైతుల సంక్షేమం కోసమే..

- రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం
- దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంపు



## భద్రత బలగాలకు తప్పిన ముప్పు

- 57 మంది మావోయిస్టు అగ్రనేతలు మృతి
- దేశంలో మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు
- ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, భద్రతా దళాలు సంయుక్తంగా కూంబింగ్
- 2024లో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య 121 ఎన్‌కౌంటర్లు

## మంత్రులపై అసహనం

- కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు
- ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది
- వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. - మిగతా3లో



## నూతన ఏడాది సీఎం చంద్రబాబు తొలి సంతకం

- రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల
- సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలపై చంద్రబాబు తొలిసంతకం
- రూ. 24 కోట్ల నిధుల విడుదలకు సీఎం ఆమోదం
- 1,600 మంది పేదలకు చేకూరనున్న లబ్ధి

**అమరావతి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2025 సంవత్సరంలో తొలి సంతకం చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధిలోని నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్ పై ఆయన సంతకం చేశారు. రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు - మిగతా3లో

## అమరావతి నిర్మాణ పనులకు టెండర్లు

- పనులు వేగం పెంచడమే లక్ష్యంగా సీఆర్‌డీఏ ముందుకు..
- రాజధాని ప్రాంతంలో పలు నిర్మాణాలకుగాను రూ. 2, 300 కోట్లకు బుధవారం టెండర్ల పిలిచింది
- సీఆర్‌డీఏ ద్వారా రూ. 1470 కోట్లు, ఏడీసీ ద్వారా రూ. 852 కోట్లు టెండర్లను పలిచాయి.
- బ్యాలెన్స్ ఫ్లడ్ మిటికేషన్ నిర్మాణ పనులకు సైతం టెండర్లను పిలిచాయి.

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగం పెంచడమే లక్ష్యంగా సీఆర్‌డీఏ ముందుకు వెళు తుంది. అందులోభాగంగా అమరావతిలో పలు నిర్మాణ పనులకు ఏపీ సీఆర్‌డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ) టెండర్ల పిలిచింది. రాజధాని ప్రాంతంలో పలు నిర్మాణాలకుగాను రూ. 2, 300 కోట్లకు బుధవారం టెండర్ల పిలిచింది. సీఆర్‌డీఏ ద్వారా రూ. 1470 కోట్లు, ఏడీసీ ద్వారా రూ. 852 కోట్లు టెండర్లను పలిచాయి. ఈ నిధులతో.. పలు జోన్లలో రహదారులు, మంచినీటి సరఫరా, పవర్ తదితర ట్రంక్ ఇన్ ఫ్రా పనుల చేపట్టనున్నారు. అలాగే మరికొన్ని జోన్లలో నీరుకొండ రిజర్వాయర్‌కు సంబంధించి.. బ్యాలెన్స్ ఫ్లడ్ మిటికేషన్ - మిగతా3లో



# భద్రత బలగాలకు తప్పిన ముప్పు



ఛత్తీస్‌గఢ్, జనవరి 01: ఛత్తీస్‌గఢ్‌లో భద్రత బలగాలకు తృటిలో ప్రమాదం తప్పింది. భద్రత బలగాలే లక్ష్యంగా ఐ.ఈ.డీ బాంబులను మావోయిస్టులు అమర్చారు. రహదారిపై తనిఖీల్లో భాగంగా వాటిని భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ వెంటనే భద్రత బలగాలు రంగంలోకి దిగాయి. ఆయా బాంబులను నిర్వీర్యం చేశాయి. బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఐ.ఈ.డీ బాంబులు.. మూడు కేజీలు బరువు ఉన్నాయని పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు. మరోవైపు దేశంలో మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, భద్రతా దళాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఆయా వివరాలను పోలీస్ ఉన్నతాధికారులు బుధవారం రాయ్‌పూర్‌లో వివరించారు. ఈ ఒక్క ఏడాది.. 2024లో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య 121 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. వాటిలో 217 మంది తీవ్రవాదులు మరణించారు.

ఇక గత ఐదు సంవత్సరాల్లో హతమైన మావోయిస్టుల్లో 57 మంది అగ్రనేతలు ఉన్నారన్నారు. దశాబ్దాల చరిత్ర ఉన్న వామపక్ష తీవ్రవాద చరిత్రలో ఈ ఏడాది బస్తర్‌లో అత్యధికంగా సీనియర్ మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. ఇక మరణించిన మావోయిస్టు అగ్రనేతల్లో.. ఆరుగురు ప్రత్యేక జోనల్ కమిటీ (ఎస్‌జెడ్‌సి) సభ్యులు, నక్సల్స్‌కు సంబంధించిన వివిధ రాష్ట్ర కమిటీల సభ్యులు, 16 మంది డివిజనల్ కమిటీ (డివిసి) సభ్యులు, 32 మంది ఏరియా కమిటీ సభ్యులు, ఒక కంపెనీ డిప్యూటీ కమాండర్, ఇద్దరు ప్లాటూన్ కమాండర్లు ఉన్నారన్నారు.

ఈ ఏడాది 925 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా... ఒక్క బస్తర్‌లోనే 792 మంది తీవ్రవాదులు లొంగిపోయారన్నారు. అలాగే ఈ ప్రాంతంలో 284 ఆయుధాలతోపాటు 311 ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సమగ్రమైన వ్యూహ రచనతో 2024లో బస్తర్‌లో అత్యధికంగా.. 57 మంది మావోయిస్టు అగ్రనేతలను నిర్వీర్యం చేశాయని పోలీస్ ఉన్నతాధికారి సోదాహరణా వివరించారు. ఇక హతమైన మావోయిస్టు అగ్రనేతల తలలపై రూ. 4.62 కోట్ల రివార్డు ఉందని గుర్తు చేశారు.

# ఎయిడ్స్‌కు టీకా...




**లండన్ :** ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధికి టీకా వచ్చేసింది. ఈ టీకా కోసం ప్రపంచం కొన్ని సంవత్సరాలుగా కళ్లు కాయలు కాచే విధంగా ఎదురుచూస్తోంది. 2000 నుంచి 2008 వరకు ప్రపంచం మొత్తం ఎయిడ్స్ అంటే భయపడిపోయింది. ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ఆసియా, ఆఫ్రికా అని తేడా లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఎయిడ్స్ నివారణ పై.. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసింది. బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. నాడు పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా అనే యాడ్ విస్తృతంగా ప్రచారం, ప్రసారం కావడానికి ప్రధాన కారణం కూడా అదే. అయితే ఎయిడ్స్ వల్ల నాటి రోజుల్లో లక్షలాది మంది చనిపోయారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో చాలామంది కన్నుమూశారు. ఎయిడ్స్ వచ్చిన వారిని సామాజికంగా బహిష్కరించడంతో నరకం చూశారు. అందువల్లే ఎయిడ్స్ పై ప్రపంచ దేశాలు యుద్ధం ప్రకటించాయి. నివారణకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాయి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే సెలబ్రిటీలు తమ బాధ్యతగా ఎయిడ్స్ నివారణ పై ప్రచారం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమవంతుగా వివరించే ప్రయత్నం చేశారు. 2009 తర్వాత జరిగిన పరిశోధనల అనంతరం ఎయిడ్స్ నివారణకు మందులు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ఎయిడ్స్ తగ్గకపోయినప్పటికీ.. రోగి జీవిత కాలాన్ని పెంపొందించే అవకాశం దక్కింది. పరిశోధనలు నిత్యం జరగడం వల్ల కొత్త కొత్త మందులు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్ని మందులు అందుబాటులోకి వచ్చినా ఎయిడ్స్ నివారణ మాత్రమే సాధ్యమైంది. రోగి జీవితకాలం పెంపొందించడం మాత్రమే సాధ్యపడింది. కానీ ఎయిడ్స్ నిర్మూలన అనేది వీలు కాలేదు. అయితే ఇప్పుడు ప్రపంచానికి శుభవార్త చెప్పే విధంగా ఎయిడ్స్ శాశ్వత నిర్మూలనకు వ్యాక్సిన్ వచ్చింది. గిలీడ్ సైన్సెస్ అనే సంస్థ ఒవనిజేఇజీజూజూజీలతితీ అనే టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ టీకా 20 లక్షల మంది దాకా చేరుతుంది. దక్షిణాఫ్రికా, టాంజానియా ప్రాంతాలలో ఈ వ్యాక్సిన్ కు సంబంధించి ట్రయల్ నిర్వహించారు. దీనివల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దక్షిణాఫ్రికా, టాంజానియా లో ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ మరణాలు కూడా అదే సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ఇక్కడ ట్రయల్స్ నిర్వహించారు. అవి విజయవంతం కావడంతో ఎయిడ్స్ టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. ప్రతి ఏడాది రెండుసార్లు ఈ టీకా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీని ధర ఎంత అనేది బయటికి చెప్పలేదు. వ్యాక్సిన్ బయటికి రావడంతో.. మరో మూడు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. రకరకాల అపోహలు చెలరేగుతున్నాయి. వ్యాక్సిన్ ధర పేదలకు అందుబాటులో ఉండదని.. కేవలం శ్రీమంతులకు మాత్రమే దీనిని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని.. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఆరోగ్య విభాగం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ వ్యాక్సిన్ ను పేద దేశాలకు ఉచితంగా అందించాలనే డిమాండ్లు మొదలయ్యాయి. అయితే ఈ వ్యాక్సిన్ ను కేవలం గిలీడ్ సైన్సెస్ మాత్రమే అభివృద్ధి చేసిన నేపథ్యంలో.. దానికి మాత్రమే పేటెంట్ రైట్స్ ఉంటాయని తెలుస్తోంది. ఈ వ్యాక్సిన్ తయారీకి ఆ కంపెనీ భారీగా నగదు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. ఎయిడ్స్ 1983లో వెలుగులోకి వచ్చింది. దీనిని మొట్టమొదటిసారిగా అమెరికాలో గుర్తించారు. ఆ తర్వాత ఈ వ్యాధి అన్ని దేశాలకు విస్తరించింది. ఎయిడ్స్ అనేది ప్రపంచ దేశాలకు పెను ముప్పుగా మారింది. దీంతో ఎయిడ్స్ కు మందు లేదు.. నివారణ మాత్రమే సాధ్యం అనే నినాదం అప్పట్లో పుట్టుకొచ్చింది. ఎయిడ్స్ వల్ల ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా 4.2 కోట్ల మంది చనిపోయారు. మొత్తంగా 8.8 కోట్ల మందికి ఈ వ్యాధి సోకింది. గత ఏడాది చివరి నాటికి నాలుగు కోట్ల మంది ఎయిడ్స్ తోనే బతికీడుస్తున్నారు.. వారు మందులు వాడుతూ తమ జీవిత కాలాన్ని పెంచుకుంటున్నారు.

# మహిళా ఓటర్లే కీలకం



**న్యూఢిల్లీ :** ఎన్నికలు వచ్చాయంటే సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు ముందుకొస్తాయి. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉంటే వారిని ఆకట్టుకోవడం కోసం ఏం చేయాలా అని అన్ని పార్టీలూ ఆలోచిస్తుంటాయి. త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడు ఇలాంటి సమీకరణాలతో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు సమీపిస్తున్న వేళ ఈ పట్టణ రాష్ట్రంలో వర్గాలు, ప్రాంతాలవారిగా ఓటర్లను విభజించి ఆకట్టుకునే ప్రయత్నాలు సైతం ఊపందుకున్నాయి. ఇందులో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నవారు ఢిల్లీలో నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు. నగర జనాభాలో 40 లక్షల మంది.. అంటే 24 శాతం ఈ ప్రాంతానికి చెందినవారేనని గణాంకాలు చెబుతు న్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో నివసించే సమూహం ఎటు మొగ్గుచూపితే అటు అధికారం కైవసమవుతుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అసలు పూర్వాంచల్ అంటే ఏంటి.. ఆ ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ఢిల్లీలో ఎందుకు నివాసం ఉంటున్నారు.. గత ఎన్నికల్లో వారంతా ఏ పార్టీ వైపు మొగ్గుచూపారు.. వంటి అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. హిందీలో 'పూర్వ్' అంటే తూర్పు అని అర్థం. పశ్చిమాన రాజస్థాన్, హర్యానా నుంచి తూర్పున బీహార్, జార్ఖండ్ వరకు హిందీ మాట్లాడే ప్రజలున్న భారతదేశంలో తూర్పు ప్రాంతాన్ని పూర్వాంచల్ అంటారు. ఇది ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలు (గోరఖ్‌పూర్, వారణాసి)తో పాటు బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల వరకు విస్తరించి ఉంది. ఇక్కడి ప్రజలు హిందీలో ఓ ప్రత్యేక యాస (భోజ్‌పురి) మాట్లాడతారు. భాష మాత్రమే కాదు, ఆహార, సంస్కృతుల్లోనూ మిగతా ప్రాంతాలతో పోల్చితే భిన్నత్వం కనిపిస్తుంది. రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్ అంతటా గోధుమ ప్రధాన ఆహారం కాగా, పూర్వాంచల్ వాసులు మాత్రం వరి అన్నాన్నే ఎక్కువగా ఇష్టపడతారు. మిగతా ప్రాంతాలతో సంబంధంలేని ప్రత్యేక పర్వదినాలు ఈ ప్రాంతంలో కనిపిస్తాయి. సామాజిక, ఆర్థిక స్థితిగతుల ప్రకారం చూస్తే మిగతా దేశం కంటే ఈ ప్రాంతవాసుల్లో ఎక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన కనిపిస్తారు. అందుకే దేశవ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న ప్రాంతాలకు వలసపోతూ ఉపాధి వెతుక్కుంటూ ఉంటారు. భవన నిర్మాణ కార్మికుల నుంచి డ్రైవర్లు, స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు వంటి కింది స్థాయి ఉద్యోగాల్లో వీరు ఎక్కువగా కనిపిస్తారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇలా ఉపాధి కోసం వచ్చి నివసిస్తున్న పూర్వాం చల్ వాసులు నగర జనాభాలో 4వ వంతు ఆక్రమించారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు ఈ ప్రాంతానికి చెందినవారని అర్థం. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలుండగా, వాటిలో 17 నుంచి 20 అసెంబ్లీ స్థానాల్లో పూర్వాంచల్ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంది. మరికొన్ని నియోజకవర్గాల్లో గణనీయంగా ఉంది. ఢిల్లీలో వరుసగా రెండు పర్యాయాలు ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించడం వెనుక పూర్వాంచల్ ఓటర్ల పాత్రే కీలకమని గ్రహించిన భారతీయ జనతా పార్టీ (ఃఏఖ).. వారిని ఆకట్టుకోవడం కోసం వ్యూహాలు రచిస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి జనాభా ఎక్కువగా ఉన్న పూర్వాంచల్ ఓటర్లు.. కేజ్రీవాల్ ప్రకటించే ఉచిత విద్యుత్తు, మెరుగైన ప్రభుత్వ పాఠశాలలు, మహల్లా క్లినిక్‌ల ద్వారా గల్లీల్లో లభించే వైద్యం వంటి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆ పార్టీకి కొమ్ముకాస్తూ వచ్చారు. తమకు బలమైన ఓటుబ్యాంకుగా మారిన పూర్వాంచల్ ఓటర్లను జాబితా నుంచి తొలగించేలా బీజేపీ కుట్ర చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్న కమలనా థులు.. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకోవడం కోసం ఆ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రచారపర్వంలో రంగంలోకి దించుతున్నారుఈ క్రమంలో భోజ్‌పురి గాయ కుడు, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీతో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఎన్నికల ప్రచారపర్వంలో ముందు వరుసలో నిలబెట్టింది. బిజెపి తన ఎన్‌డిఎ మిత్రపక్షాలు జెడియు మరియు ఎల్‌జెపికి కొన్ని సీట్లు ఇవ్వాలని కూడా ప్లాన్ చేసింది, తద్వారా బిహార్‌తో సంబంధం ఉన్న ఈ మిత్రపక్షాల కారణంగా పూర్వాంచలి ఓటర్లు బిజెపిలో చేరారు. బిజెపి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీహార్ ఉప ముఖ్యమంత్రులను మాత్రమే కాకుండా, అరవింద్ కేజ్రీవాల్‌ను ఎదుర్కోవడానికి బీహార్ మరియు తూర్పు యుపి నుండి చాలా మంది సీనియర్ ఎంపీలు మరియు నాయకులను కూడా రంగంలోకి దింపుతోంది. ఇదొక్కటే కాదు, బీజేపీ తమ పూర్వాంచల్ మోర్చాతో సహా అన్ని మోర్చాలకు పూర్వాంచల్ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రచార కార్యక్రమాలను అప్పగించింది. గతంలో నిర్వహించిన "చాయ్ పే చర్చ" (టీ తాగుతూ చర్చించడం) మాదిరిగా "లిట్టీ-చోఖా పే చర్చ" జరుపాలని సూచించింది. లిట్టి-చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో పేరెన్నికగల వంటకం. హైదరాబాద్ బిర్యానీ, ఆగ్రా పేటా, దక్షిణదిన ఇడ్లీ తరహాలో లిట్టి చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఇది ఎక్కడైనా కనిపించింది అంటే అక్కడ పూర్వాంచల్ వాసులు ఉన్నారని అర్థం. లిట్టీ-చోఖా మీద చర్చించడం ద్వారా ఆ ప్రాంత ఓటర్లను ఆకట్టుకోవచ్చున్నది కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో పాటు ఇదే మాదిరిగా ఓ డజను పథకాలను బీజేపీ అమలు చేయబోతోంది. ఈ కార్యక్రమాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జాతీయ, ప్రాంతీయ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విజయానికి దారితీసే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదన్నది బీజేపీ విధానం. అందులో భాగంగా పూర్వాంచల్ ఓటర్లకు దగ్గరయ్యేందుకు "పూర్వాంచల్ స్వాభిమాన్ సమ్మేళనం", పూర్వాంచల్ సాంస్కృతిక కమిటీ సంప్రదింపు ప్రచారం, "పూర్వాంచల్ సమాజ్ సంవాదం" వంటి కార్యక్రమాలలో 150 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు 25,000 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ఈ కార్యక్రమాల కంటే ఈ సమాజానికి రాజకీయ భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా మాత్రమే బీజేపీ లాభపడుతుందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అందుకే ఒక్కో బూత్‌లో కనీసం ఐదుగురు పూర్వాంచలి బీజేపీ నేతలు, కార్యకరతలను పార్టీ సిద్ధం చేస్తుంది. అలాగే 1,200 సభలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పూర్వాంచల్ ప్రాంతంలో పట్టున్న మిత్రపక్ష రాజకీయ పార్టీలు జనతాదళ్ (యునైటెడ్), లోక్‌జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్) వంటి పార్టీలకు ఢిల్లీ అసెంబ్లీలో సీట్లు కేటాయించి పోటీ చేయించే ఆలోచనలో కూడా కమలనాథులు ఉన్నట్టు సమాచారం. ఇలా బహుముఖ వ్యూహంతో పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకుని ఈ సారి ఎలాగైనా సరే ఢిల్లీ గద్దెపై కమలం జెండా ఎగరేయాలన్న కృతనిశ్చయంతో కాషాయ పార్టీ ఉంది.

## రైతుల సంక్షేమం కోసమే..



**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను న్యూఢిల్లీలో విలేకర్ల సమావేశంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంచినట్లు వివరించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ. 800 కోట్ల కేటాయించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే 50 కిలోల బస్తా డీఏపీ.. రూ. 1,350కి రైతులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు.

డీఏపీ ఎరువుల సబ్సీడీకి అదనంగా రూ. 3,850 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

## 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా 2024..!



ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ముగిశాయి. అన్ని దేశాల ప్రజలు 2024కు గుడ్‌బై చెప్పి 2025లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం 2024 సంవత్సరానికి సంబంధించి ఓ కీలక విషయం చెప్పింది. 1901 నుంచి గడిచిన 124 ఏళ్లలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని వెల్లడించింది. 2024లో నేలపై కనిష్ఠ ఉష్ణోగ్రతల సగటు సాధారణ సగటు కంటే 0.65 డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా ఉందని పేర్కొంది. 1901 నుంచి 2020 వరకు నమోదైన దీర్ఘకాలిక సగటు కంటే ఇది చాలా ఎక్కువని భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మొహపాత్ర తెలిపారు. అందుకే 2024 ఏడాది గత 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని అన్నారు. దాంతో ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదై ఉన్న 2016 రెండో స్థానానికి వెళ్లిపోయిందని చెప్పారు. 2016లో నేలపై సాధారణ కనిష్ఠ సగటు ఉష్ణోగ్రత కంటే 0.54 సెల్సియస్ ఎక్కువగా నమోదైందని అన్నారు. వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్, క్లైమేట్ సెంట్రల్ అనే రెండు వాతావరణ శాస్త్రవేత్తల బృందాలు ప్రతి ఏడాది ఉష్ణోగ్రత రిపోర్టులు అందిస్తాయి. 2024లో మొత్తం 41 కిపైగా రోజులు ప్రమాదకరమైన వేడి కలిగిన రోజులుగా రికార్డయ్యాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు.

## మన్మోహన్ స్మారకం కోసం రెండు స్థలాలను ప్రతిపాదించిన కేంద్రం



**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం నిర్మించే ప్రక్రియను కేంద్రం ప్రారంభించింది. రాజ్‌ఘాట్, రాష్ట్రీయ స్మృతి స్థల్‌తో పాటు కిసాన్ ఘాట్ సమీపంలో 1 నుంచి 1.5 ఎకరాల స్థలంలో స్మారక చిహ్నం కోసం ప్రతిపాదించినట్టు సమాచారం. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ప్రాంతాలను ఇప్పటికే పరిశీలించారు. ఈ రెండు స్థలాల్లో ఒక స్థలాన్ని ఎంచుకోవాలని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు అధికారులు సూచించినట్టు తెలుస్తోంది. కొత్త విధానం ప్రకారం, మెమోరియల్ కోసం స్థలాన్ని ట్రస్టుకు మాత్రమే కేటాయించాల్సి ఉంటుంది. ఆ కారణంగా ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందు ట్రస్టు ఏర్పాటు కావాలి. ట్రస్టు ఏర్పాటయిన వెంటనే భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. నిర్మాణం కోసం సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో ఎంఓయూపై సంతకం చేయాలి. కాగా, మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ స్మారకాలు ఉన్న రాజ్‌ఘాట్‌కి సమీపంలో ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. మన్మోహన్ సింగ్ మరణానంతరం స్మారక చిహ్నం నిర్మాణంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కూడా నడిచింది. స్మారక చిహ్నం కేటాయించే చోటులోనే అంత్యక్రియలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీజేపీ తిప్పికొట్టింది.

## ఎలన్ మాస్క్ తన పేరు మార్చుకున్నారా

**న్యూయార్క్ :** అమెరికన్ బిలియనీర్, ఎక్స్ యజమాని ఎలోన్ మస్క్ ప్లాట్‌ఫారమ్‌పై తన పేరును మార్చుకున్నారు. ఆయన ఎక్స్ లో తన పేరును కెకియస్ మాక్సిమస్‌గా మార్చుకున్నాడు. అతను తన ప్రొఫైల్ పిక్చర్ నుండి తన ఫోటోను తీసివేసి, దాని స్థానంలో 'పెప్ ది ఫ్రాగ్' మీమ్ ఫోటోను అప్ లోడ్ చేశాడు. ఇందులో పెప్ యోధుడిలా దుస్తులు ధరించి, చేతిలో గేమ్ జాయ్‌స్టిక్ పట్టుకుని ఉన్నారు. ఇంతకుముందు మస్క్ ట్విట్టర్ పేరును ఎక్స్ గా మార్చారు. మస్క్ తన సోషల్ మీడియా పోస్ట్‌ల కారణంగా తరచూ వార్తల ముఖ్యాంశాల్లో నిలిచారు. కెకియస్ మాక్సిమస్ ఒక మెమెకోయిన్, క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో పెద్ద పేరు. గత కొద్ది రోజులుగా దీనికి సంబంధించిన కార్యకలాపాలు పెరిగి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. దీని 24-గంటల ట్రేడింగ్ వాల్యూమ్ 2,734,948డాలర్లకి పెరిగింది. పెట్టుబడిదారులు దానిపై ఆసక్తి చూపుతున్నారు. డిసెంబర్ 27న గరిష్ట స్థాయికి చేరుకుంది. కెకియస్ మాక్సిమస్ లో తాజాగా భారీ జంప్ కనిపిస్తోంది. అయితే, ఫ్లాట్ ఫారమ్ పై తన పేరును ఎందుకు మార్చుకున్నాడో మస్క్ ఇంకా వివరించలేదు. మీమ్ కాయిన్స్ అనేది ఇంటర్నెట్‌లో జరుగుతున్న ట్రెండ్‌లు లేదా మీమ్‌ల ద్వారా ప్రేరణ పొందిన క్రిప్టోకరెన్సీ. కొన్ని సంవత్సరాల క్రితం కూడా మస్క్ షిబా ఇను ప్రేరేపిత డాడ్జ్‌కాయిన్ గురించి నిరంతరం ట్వీట్ చేయడం ద్వారా చాలా ప్రజాదరణ పొందేలా చేశారు.

# అమరావతి నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఏపీలోనే!

-మొదటిపేజీ తరువాయి

చిక్కుముడులు వేశాడు జగన్.. నేను వాటిని విప్పదీసి ట్రాక్‌లో పెట్టాను. పోలవరాన్ని కూడా ట్రాక్‌లోకి తీసుకువచ్చాను. ఇపుడిప్పుడే ట్రాక్‌లో పెడుతున్నాను. అమరావతికి డబ్బులు తీసుకువచ్చాను. పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**సినిమాలపై...**

అలాగే ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులపై, సినిమాలపై మీడియా ప్రతినిధులు పలు ప్రశ్నలు అడుగగా సీఎం ఈ విధంగా సమాధానం ఇచ్చారు. సినిమాలకు సంబంధించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు హైదరాబాద్ ఇప్పుడు హబ్‌గా మారిందని.. ఇప్పుడు ఓవర్సీస్ మార్కెట్ సినిమాకు బాగా పెరిగిందన్నారు. ఇప్పుడు దేని మీద ఫోకస్ చేయాలో దాని మీద చేయాలని.. మనకు ఇప్పుడు సినిమా గురించి అంత అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కొంతకాలంగా సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఇక ఏపీలోనే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు

**షెల్టర్ కోసమే వారి రాక..**

ఏ రాష్ట్రంలో కూడా 6 నెలల్లో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదన్నారు. జగన్ సీపీఎస్ అమలు చేయలేదని, తనకు తెలియక హామీ ఇచ్చాను అని చెప్పారని విమర్శించారు. మద్య నిషేధం వంటి పలు హామీలు అమలు చేయలేదన్నారు. మొదటిసారి ఏపీ చీఫ్ సెక్రటరీగా బీసీకి ఇచ్చానన్నారు. "మా పార్టీ ప్రెసిడెంట్ బీసీ, కేంద్ర మంత్రి బీసీ ... నేను మాత్రమే ఇచ్చాను. సోషల్ రీ ఇంజనీరింగ్ నేను చేస్తున్నాను. చీఫ్ సెక్రటరీకి కాలిబర్, బీసీ రెండు విజయానందకు అర్హతలు. వైసీపీలో ఉన్నవారు షెల్టర్ తీసుకోవడానికి ఈ మూడు పార్టీల్లోకి వస్తున్నారు. దీనిపై మూడు పార్టీలలో చర్చ జరుగుతుంది. సంకీర్ణం ఉన్నప్పుడు ఇటువంటివి జరుగుతుంటాయి. అన్ని విషయాలు మాట్లాడుకుంటాం" అని తెలిపారు. పార్టీ సభ్యత్వం 94 లక్షలకు చేరిందని.. టీడీపీ కేడర్‌లో హోప్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. వాళ్ళ హోప్స్‌కు రీచ్ కావాలన్నారు. "గతంలో టీడీపీ నేతలను హతమార్చారు.. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలా వరకు సర్దుబాటు చేస్తున్నాను. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము... అందరి అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది... అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను... అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**శుభాకాంక్షల వెల్లువ**

మరోవైపు నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును పలు శాఖల అధిపతులు, అనేక మంది అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ సీఎంను సీఎస్, డీజీపీ, ఇతర అధికారులు కలిసి న్యూఇయర్ విషెస్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబును చూసేందుకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.

**సీఎంకు ఎన్జీవో, జేఏసీ నేతల వినతులు..**

అలాగే సీఎంను ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, నూతన ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్, జేఏసీ సెక్రటరీ జనరల్ యూటీఎఫ్ కార్యదర్శి ప్రసాద్, ఎన్జీవో నేతలు కలిశారు. ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు నాయకులు. అనంతరం పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్‌లు పెండింగ్ బకాయిలు, పీఆర్సీ కమిటీ నియామకం, 62 సంవత్సరాల పదవి విరమణ పెంపు, ఎమ్‌పీహెచ్ఏ తొలగింపు తదితర అంశాలపై ముఖ్యమంత్రికి వివరించి ఎన్జీవో, జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

**తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా**

ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సెలింగ్ చేస్తున్నానని తెలిపారు. తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా అని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణుల అభిప్రాయాలకు, తన ఆలోచనలకు తేడా ఉంటోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, సమాజానికి హానికరమైన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అన్నారు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్టే ఇప్పుడు కూడా పనిచేస్తానని తెలిపారు. 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం అని అభివర్ణించారు. గత ఐదేళ్లు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, మీడియా కూడా ఇబ్బందులు పడిందని... ఆ ఇబ్బందుల నుంచి ఇప్పుడు విముక్తి కలిగిందని చెప్పారు. గత 6 నెలలుగా అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని అన్నారు. అధికారులను కూడా గత ఐదేళ్లు బురదలోకి నెట్టారని, కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని చంద్రబాబు వెల్లడించారు. అమరావతి గురించి మాట్లాడుతూ, ఏపీ రాజధానిగా అమరావతికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రులపై అసహనం

-మొదటిపేజీ తరువాయి

ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు నేతలకు డౌటు సామాజికవర్గానికి చెందిన... మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది. రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. కడప జిల్లాలో ఇంత మంది ఉన్న నేతలున్నా తొలిసారి గెలిచిన వారికి ఇచ్చిన ప్రయారిటీ సీనియర్ నేతలకు ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారు. దీంతో పాటు పనితీరు కూడా సరిగా లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. కేవలం రాయచోటి లో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారన్నఏకైక కారణంతోనే ఆయనకు మంత్రి పదవి లభించిందన్నది వాస్తవమని ఆ ప్రాంతనేతలే అంటున్నారు. పవన్‌కి షేక్ హ్యాండిచ్చిన బొత్స? వైసీపీకి కూడా హ్యాండ్ ఇస్తున్నారంటూ జోరుగా ప్రచారం సాగింది. జనసేనలోకి మరికొన్ని రోజుల్లోనే బొత్స జంప్ అవుతున్నారు? అందుకే కనపడగానే కనిసిపోయారంటూ ప్రచారం పీక్స్‌కి చేరింది.ఈ మధ్య మంత్రి పార్థసారథి, మాజీ మంత్రి జోగి రమేష్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం ఏపీలో రచ్చ లేపింది. ఇద్దరూ కలిసి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడంపై ఇటు వైసీపీ?అటు కూటమి ప్రభుత్వంలోనూ పెద్ద చర్చకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ఎలా పాల్గొంటారంటూ ప్రభుత్వ పెద్దలు పార్థసారథిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే? ఇటు వైసీపీ నుంచి జంప్ అవుతున్నారన్న ప్రచారంపై జోగి రమేష్‌ను అధిష్టానం అడిగినట్లు తెలుస్తోంది. ఇక పై రెండు ఇష్యూస్ సోషల్ మీడియా ప్రచారమైతే? జోగి-పార్థసారథి ఎపిసోడ్‌పై నేతలే విమర్శలు గుప్పిస్తూ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే జోగి రమేష్ కార్యక్రమానికి వచ్చేంతవరకు తనకు తెలియదని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన్ను చూసి షాక్ అయ్యానంటూ టీడీపీ అధిష్టానానికి పార్థసారథి క్లారిటీ ఇచ్చారు.మొత్తంగా? అధికార, విపక్ష నేతలు పొరపాటున కలిసినా? మర్యాదపూర్వకంగా చేయి కలిపినా నెగిటివ్ ప్రచారం ఓరేంజ్‌లో నడుస్తోంది పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారన్న ప్రచారం లాంటిదే ఇప్పుడు జరిగింది. నేను పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉన్నానో కార్యకర్తలకు తెలుసు. నా కొడుకు ఆరోగ్యం బోగోలేదని హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నాను. దాదాపు నెల 15 రోజులు ఆసుపత్రి పనుల్లో బిజీగా ఉన్నాను. కానీ ప్రతిదీ భూతద్దంలో పెట్టి చూడటం సరికాదు అని హితవు పలికారు.తాజాగా విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా వివాదానికి కేంద్రంగా మారారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు పాదాభివందనం చేశారన్నది ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారింది. కొండపల్లి శ్రీనివాస్ పై సొంత సోషల్ మీడియాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ తాను బొత్సకు పాదాభివందనం చేయలేదని కొండపల్లి శ్రీనివాస్ చెబుతున్నారు. అదేసమయంలో ఇటీవల మంత్రి పార్థసారధి మాజీ మంత్రి జోగి రమేష్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన కూడా పార్టీని ఇబ్బందులకు గురిచేసింది. అయితే ఆయన తెలియకుండా పోయారన్న వివరణ ఇచ్చుకున్నారు. ఇలా తొలి మంత్రివర్గంలోనే చంద్రబాబుకు గతంలోఎన్నడూ లేనివిధంగా తొలిసారి ఇబ్బందులుగా తయారయ్యారు.

# తమ్మినేని ఫ్యాన్ వదిలి... గ్లాసు పట్టుకుంటారా..

**శ్రీకాకుళం :** సిక్కోలు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో తమ్మినేని టచ్‌లోకి వెళ్లారం జరిగింది. అందుకే ఆయన గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారని వైసీపీ ((శ్రేణులు భావించాయి. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాం ఇంటికి శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. అసలే ఒక్కో కీలక నేత పార్టీని వీడుతుండటం అధినేత జగన్‌ను ఆందోళనకు గురిచేస్తోంది.ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ మార్పు అనంతరం తమ్మినేని సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లారని.. పార్టీ మీద అలిగారని జిల్లాలో ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉన్నారని.. త్వరలో ఆయన పార్టీ సైతం మారతారని ఊహాగానాలు ప్రచారం అవుతున్న క్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ భేటీ జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. తమ్మినేని ఇంటికి బొత్స సత్యనారాయణ వస్తున్నారని తెలియడంతో ఆముదాలవలస ప్రస్తుత ఇంఛార్జ్ చింతాడ రవికుమార్ కూడా మాజీ స్పీకర్ నివాసానికి వెళ్లి కలిశారు.ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లి పరామర్శించారు. తమ్మినేని కుమారుడుకి ఇటీవల మేజర్ సర్జరీ కావడంతో బొత్స, నియోజకవర్గ ఇంఛార్జ్, వైసీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. దాదాపు అరగంటకు పైగా తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స, పార్టీ ఇంఛార్జ్ చర్చించారు.



నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సైతం వారు చర్చించినట్లు సమాచారం.బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు తనతో భేటీ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష నేతల మధ్య కలయిక వేరే లెవల్ పొలిటికల్ సిన్మా చూపిస్తోంది. అనుకోకుండా ఎక్కడైనా కలిసినా, కలిసి చెయ్యి కలిపినా, ఆత్మీయ ఆలింగం చేసుకున్నా? నెక్స్ డే వేరే లెవల్ పబ్లిసిటీ జరుగుతోంది. పార్టీ జంప్ లేదంటే పర్సనల్ బెనిఫిట్స్ కోసం కలిశారంటూ ప్రచారం హోరెత్తుతోంది. సోషల్ మీడియాలో అయితే మూడు పోస్టులు ఆరు లైకులు అన్నట్లుగా పండగ వాతావరం కనిపిస్తోంది. ఇక ట్రోలర్స్‌కు ఫుల్ మీల్స్ అన్నట్లే.ఇంకిప్పుడు నమస్తే పెడితే కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం లేటెస్ట్‌గా ట్రెండ్ అవుతోంది. యస్? మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కనిపించగానే లేచి కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. రెండ్రోజులుగా ఏపీ పొలిటిక్స్‌లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి కొండపల్లి స్పందించాల్సిన అవసరం కూడా ఏర్పడింది. అయితే అదంతా తప్పుడు ప్రచారం అంటున్నారు కొండపల్లి శ్రీనివాస్. సంస్కారంతో నమస్కారం పెట్టానంటున్నారు. కొత్త నాయకత్వాన్ని బలహీనపరిచేందుకే దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారాయన.ఇటు బొత్స సత్యనారాయణ కూడా ఇష్యూపై రియాక్టయ్యారు. కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని? కొండలపల్లి శ్రీనివాస్‌ను బలి చేస్తున్నారన్నారు. ఇక ఆ మధ్య పవన్- బొత్స పలకరింపులపైనా ఇలాంటి వ్యవహారమే నడిచింది. అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఒకరికొకరు ఎదురుపడ్డారు. ఒకరుకొకరు ఎదురెల్లి షేక్ హ్యాండ్ ఇచ్చుకుని? ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ నమస్కారం పెట్టుకుని వెళ్లిపోయారు. ఇక ఆ సీన్ బయటకొచ్చిందో లేదో? ఫుల్ ట్రెండ్ అయ్యింది.తమ్మినేనిని పరామర్శించిన అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల సర్జరీ కావడంతో తమ్మినేని నానిని చూసేందుకు వచ్చాం. దేవుడి దయవల్ల అతడు బాగున్నాడు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నా కాళ్లు మొక్కాడన్న వార్తలపై మాట్లాడను. ఆ వదంతులు ఎవరు పుట్టించారో, ఎవరైతే తేల్చుకోవాలో వారే దానిపై సమాధానం చెప్పుకుంటారు. నాకు సంబంధం లేని విషయం. అతనిపై ఎవరికి కోపం ఉందో, ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

## నూతన ఏడాది సీఎం చంద్రబాబు తొలి సంతకం

-మొదటిపేజీ తరువాయి

ఆయన ఆమోదం తెలిపారు. దీని ద్వారా 1,600 మంది పేదలకు లబ్ధి చేకూరనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ 31 వరకు సీఎంఆర్ఎఫ్ కింద రూ. 124.16 కోట్లు విడుదల చేసింది. మొత్తం 9,123 మంది లబ్ధి పొందారు.

## అమరావతి నిర్మాణ పనులకు టెండర్లు పిలిచిన ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణ పనులకు సైతం టెండర్లను పిలిచాయి. అయితే ఈ టెండర్లు వేసేందుకు తుది గడువు జనవరి 22వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. సంక్రాంతి వరకు సుమారు రూ. 31 వేల కోట్ల మేర నిర్మాణాలకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది.
2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయింది. దీంతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారింది. అదే సమయంలో ఏపీ అసెంబ్లీ ఎన్నిక జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు.. టీడీపీకి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తూళ్లూరు ప్రాంతంలోని మొత్తం 29 గ్రామాలను రాజధాని ప్రాంతంగా ఎంపిక నాటి ప్రభుత్వం ఎంపిక చేసింది. దీనికి అమరావతి అని నామకరణం సైతం చేసింది. అందుకోసం రైతులను ఒప్పించి.. వారి వద్ద నుంచి భూములు తీసుకొనేందుకు నాటి చంద్రబాబు ప్రభుత్వం పెద్ద యజ్ఞమే చేసింది. రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదగా శంకుస్థాపన సైతం జరిగింది. ఇక ఈ రాజధాని అమరావతికి నాటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సైతం అసెంబ్లీలో మద్దతు ప్రకటించారు. మరోవైపు రాజధాని నిర్మాణ పనులు సైతం ప్రారంభమయ్యాయి. ఇంతలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. దీంతో ముఖ్యమంత్రిగా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏపీకి మూడు రాజధానులంటూ అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. అంతే రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, పాదయాత్రలు చేపట్టారు. కానీ తాను పట్టి కుందేటికి మూడే కాళ్లు అన్నట్లుగా సీఎం వైఎస్ జగన్ వ్యవహరించారు. అంతేకాదు.. మూడు రాజధానులు అని ప్రకటించిన సీఎం వైఎస్ జగన్ .. ఏ ఒక్క ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయం పేరుతో ఒక్క ఇటుక రాయి వేసి శంకుస్థాపన చేయకపోవడం గమనార్హం. ఇంతలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. ఈ ఎన్నికల్లో కూటమికి ప్రజలు పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మాణ పనులు మళ్లీ ఊపందుకొన్నాయి. మరోవైపు.. రాష్ట్ర విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ, అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసింది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలను పూర్తి చేయడం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తుంది.

## మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసులో తొలి అరెస్ట్,

**తిరుపతి :** చిన్నపాటి ప్రమాదం అనుకున్న స్థాయి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కదలాల్సి వచ్చింది. అప్పటివరకు ప్రమాదం అనుకున్న వారే ఇది ప్రమాదం కాదు కుట్ర కోణం అనేది తెరమీదకు వచ్చింది. ఆరు నెలల పాటు సాగిన విచారణ లో తొలి అరెస్ట్ నమోదైంది. ఇంకా ఎంత మంది పై చర్యలు ఉంటాయో అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.అది మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం.. రాష్ట్ర మొత్తం కూటమి ప్రభుత్వం భారీ విజయం తో సంబరాలు చేసుకుని ఎప్పుడు ఎప్పుడు తమ నాయకులు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎదురుచూస్తున్న రోజు. అదే జూలై 21వ తేదీ 2024.. సరిగ్గా అదే రోజు వేకువజామున అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని ఫైల్స్ ఉండే గదిలో మంటలు చెలరేగి భూములకు సంబంధించిన పలు రికార్డులు అగ్గి కి ఆహుతి అయ్యాయి. ఇదంతా ప్రమాదం అనుకున్నారు. అదే కోణంలో చూశారరు.ఏపీ అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆయన అందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని గ్రహించి వెంటనే రాష్ట్ర డీజీపీని, సీఐడీ చీఫ్ ను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకి పంపారు. అంతే రాష్ట్రం మొత్తం అసెంబ్లీ టూ మదనపల్లె వైపు చూసింది. పోలీస్ శాఖ లోని పలు విభాగాలు వివిధ కోణాల్లో విచారణ చేసి ఇది ప్రమాదం కాదు... కుట్ర కోణం గా భావిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు.ప్రమాదం జరిగింది సోమవారం వేకువజామున. ఆదివారం కార్యాలయం సెలవు ఉంటుంది. అయిన కూడా అక్కడీపని చేసే సీనియర్ అసిస్టెంట గౌతమ్ తేజ ఆదివారం రాత్రి వరకు కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన వారం ముందు నుంచి సీసీ కెమెరాలు కూడా పని చేయలేదు. దీంతో మొత్తం 9 కేసులు నమోదు చేసిన విచారణ ప్రారంభించారు. ఆగస్టు 6న సీఐడీ అధికారులకు కేసు ను అప్పగించారు. సీఐడీ చేతికి ఫైల్స్ చేరినప్పటి నుంచి కేసు విచారణ వేగం పెంచుకుందాం. సుమారు ఆరు నెలల పాటు సాగిన విచారణ లో ఇందులో కీలకంగా ఉన్న వ్యక్తులను అనుమానితులు గా చేర్చారు.గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో వేల ఎకరాలు వైసీపీ నాయకులు, వారి బంధువుల పేరుతో మార్చారని అధికార కూటమి పార్టీ ఆరోపణలు చేసింది. అదే నిజం అనేలా పుంగనూరు పరిధిలోని అటవీ శాఖ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల పేరు పైకి మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇలాంటి అనేక ఎకరాల విలువైన భూములను ఆక్రమించి అది బయట పడుతుందనే ఈ మదనపల్లె ఫైల్స్ ప్రమాదం జరిగిందనేది పోలీసులు కేసు నమోదు చేసిన వాటిలోని వెనుక కథ.ఈ కేసులో ప్రదానంగా ఉన్న వారిని ఇప్పటికే పలు దఫాలు విచారణ చేశారు. కొందరి ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికారులు, స్థానిక నాయకులు, మీడియా సంస్థలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో కీలక మైన వ్యక్తి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ. ఈ కేసుకు సంబంధించి అతనిని బంగారుపాళ్యెంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి చిత్తూరు కోర్టు లో హాజరుపరిచారు. దీంతో కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి నెక్స్ ఎవరి పై చర్యలు ఉంటాయి.. ఎవరిని అరెస్టు చేయనున్నారు.. మరెంత మంది ఇందులో ఉన్నారనే విషయాలపై చర్చ నడుస్తోంది.

## ఆర్టీసీ ఎఫెక్ట్ నెలకు 200 కోట్ల భారం

**నెల్లూరు :** ఎన్నికల మేనిఫెస్టోలో మరో హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించనుంది. రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు..ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను వీలైనంత త్వరగా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని నిర్ధేశించారు. కాగా, ఇటీవలే ఈ పథకం అమలుపై ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో కన్వీనర్‌గా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే భారీగా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రోజుకు సగటున 10 లక్షల మంది వరకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పుడున్న వాటికి అదనంగా 2 వేల బస్సులతో పాటు.. 11,500 మంది సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. ఎంత రాబడి తగ్గుతుంది.?, ప్రభుత్వానికి ఎంత మేర భారమవుతుంది.?, ఏయే బస్సులకు డిమాండ్ పెరుగుతుందనే వివరాలతో ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం 44 లక్షల మంది ప్రయాణం సాగిస్తుండగా.. ఇందులో పాస్ హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేస్తారు.ఈ పథకం అమలు చేస్తే ప్రస్తుతం బస్సుల్లో 68 - 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో.. 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా

## సంపాదకీయం

# ప్రతిష్టాత్మకం.. భారతరత్న

భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. పురస్కారం కళ, సాహిత్య, విజ్ఞాన, క్రీడా రంగాలలో అత్యుత్తమ కృషికి ప్రదానం చేస్తారు. భారతరత్న పురస్కారం అత్యున్నత స్థాయిలో ప్రదర్శించిన కృషికి/చేసిన సేవకు గుర్తింపుగా ఎటువంటి జాతి, వృత్తి, స్థాయి, లింగ బేధాలను పాటించకుండా ప్రదానం చేయబడుతుంది. పురస్కారానికి ఎంపిక చేయాల్సిన జాబితాను ప్రధానమంత్రి రాష్ట్రపతికి సిఫారసు చేయవలసి ఉంటుంది. ఇది జనవరి 2, 1954లో భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత పారంభింప బడింది. 1954, జనవరి 2వ తేదీన రెండు పౌర పురస్కారాలను ప్రారంభిస్తున్నట్లు భారత రాష్ట్రపతి యొక్క కార్యదర్శి కార్యాలయం నుండి ఒక ప్రకటన జారీ అయ్యింది. వాటిలో మొదటిది అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న కాగా రెండవది దానికన్నా తక్కువ స్థాయి గల మూడంచెల పద్మవిభూషణ్ పురస్కారం. పద్మవిభూషణ్ పురస్కారం ప్రథమ, ద్వితీయ, తృతీయ వర్గాలుగా విభజించారు. 1955, జనవరి 15న పద్మవిభూషణ్ పురస్కారాన్ని పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అనే మూడు వేర్వేరు పురస్కారాలుగా పునర్వర్గీకరించారు. భారతరత్న పురస్కారం ప్రకటించినట్లు ఎన్ని ప్రకటనలు వెలువడినా, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు ప్రచురించే గెజిట్లో అధికారికంగా ప్రకటించిన తర్వాతనే ఈ పురస్కారం అధికారికంగా లభించినట్లు భావిస్తారు. పురస్కార గ్రహీతలకు రాష్ట్రపతి తన సంతకంతో కూడిన ఒక "సనదు (పట్టా), ఒక పతకం ప్రదానం చేస్తాడు. 1954 నిర్దేశాలు ప్రకారం 1 3/8 ఇంచుల (35 మిల్లీ మీటర్ల) వ్యాసార్ధం కలిగిన వృత్తాకార బంగారు పతకాన్ని ఈ పురస్కార సమయంలో బహూకరిస్తారు. పతకం ముఖ భాగంలో సూర్యుని బొమ్మ ఉండి, కింది భాగంలో వెండితో "భారత రత్న" అని దేవనాగరి లిపిలో రాసి ఉంటుంది. వెనకవైపు మధ్యభాగంలో ప్లాటినం లోహంలో భారత చిహ్నం, కింది భాగంలో వెండితో భారత జాతీయ నినాదం "సత్యమేవ జయతే" అని రాసి ఉంటుంది. ఏడాది తరువాత దీని రూపాన్ని మార్చారు. అప్పుడు మార్చిన దానినే ఇప్పటికీ వాడుతున్నారు. ఇప్పటి మోడల్ ప్రకారం రావి ఆకు ఆకారంలో ఉండి 2 5/16 ఇంచులు (59 మి.మీ.) పొడవు, 1 7/8 ఇంచుల (48 మి.మీ.) వెడల్పు షఅని 1/%8 ఇంచుల (మి.మీ.) మందం కలిగి ఉండి ప్లాటినం చట్రం కలిగి ఉంటుంది. పతకం ముందు భాగంలో మధ్యలో సూర్యుని బొమ్మ చిత్రీకరించబడి ఉంటుంది. ప్లాటినం లోహంతో తయారు చేసిన ఈ బొమ్మ 5/8 ఇంచుల (16 మి.మీ.) వ్యాసార్ధం కలిగి ఉ ండి, సూర్యుని కేంద్ర బిందువు నుంచి 5/6 ఇంచులు (21 మి.మీ.) నుంచి 1/2 దాకా (13 మి.మీ.) కిరణాలు విస్తరించి ఉంటాయి. ముందుభాగంలో భారతరత్న అన్న పదాలు, వెనుక వైపు భారత జాతీయ చిహ్నం, నినాదం సత్యమేవ జయతే 1954 డిజైన్ లోనే ఉంచేశారు. మెడలో వేయడానికి వీలుగా 2 ఇంచ్ వెడల్పు, 51 ఎం.ఎం. గల తెలుపు రిబ్బన్ ను పతకానికి కడతారు. 1957లో, వెండి పూత మార్చి ఎండిన కాంస్యం వాడటం ప్రారంభించారు. భారత రత్న పతకాలను కలకత్తాలోని అలిపోర్ ప్రభుత్వ ముద్రణశాలలో ముద్రిస్తారు. పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ, పరమ వీర చక్ర, వంటి పౌర, సైనిక పురస్కారలకు ఇచ్చే పతకాలు కూడా ఇక్కడే ముద్రిస్తుంటారు. ఈ పురస్కారం క్రింద ఎలాంటి నగదు మంజూరు చేయరు. భారత రాజ్యాంగం యొక్క ఆర్టికల్ 18 (1) ప్రకారం ఈ పురస్కార గ్రహీతలెవ్వరూ తమ పేరు ముందు, వెనుక భారతరత్న అని పేర్కొనరాదు. భారతరత్న పొందిన పౌరులకు 7వ స్థాయి గౌరవం లభిస్తుంది (మొదటిది ఆరు – రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉపప్రధాన మంత్రి, ముఖ్య న్యాయాధీశులు). కానీ ఈ గౌరవం వలన ఎలాంటి అధికారాలు లేదా పేరు ముందు ప్రత్యేక బిరుదులూ రావు. సాధారణంగా భారతరత్న పురస్కార ప్రదాన సభ రాష్ట్రపతి భవన్, ఢిల్లీలో జరుగుతుంది. 1954 నాటి నిబంధనల ప్రకారం ఈ పురస్కారం కళలు, సాహిత్యం, విజ్ఞానం, ప్రజాసేవ రంగాలలో కృషి చేసినవారికి ఇచ్చేవారు. 2011, డిసెంబరులో ఈ నిబంధనలను మార్చి "మానవజాతి పాటుపడే ఈ రంగానికైనా" అనే పదాన్ని చేర్చారు. 1954 నాటి నిబంధనలు మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడాన్ని అనుమతించేవి కావు. కానీ 1955 జనవరిలో ఈ నిబంధనను సడలించారు. భారతరత్న పురస్కారం కేవలం భారతీయులకే ప్రదానం చేయాలన్న నిబంధన ఏమీ లేదు. ఈ పురస్కారాన్ని భారత పౌరసత్వం స్వీకరించిన మదర్ థెరీసాకు 1980లో, మరో ఇద్దరు విదేశీయులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాను 1987లో, నెల్సన్ మండేలాకు 1990లో ప్రదానం చేశారు. ఈ పురస్కారం రెండుసార్లు రద్దు చేయబడింది. మొదటి సారి మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత 1977, జూలై 13వ తేదీన అన్ని పౌరపురస్కారాలను రద్దుచేశారు. తరువాత ఈ పురస్కారాలు 1980, జనవరి 25న ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయిన తర్వాత పునురుద్ధరించబడ్డాయి 1992లో ఈ పురస్కారాల "రాజ్యాంగ సాధికారత"ను సవాలు చేస్తూ కేరళ, మధ్యప్రదేశ్ హైకోర్టులలో రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు కావడంతో ఈ పురస్కారాలను రెండవసారి రద్దు చేశారు. ఈ వ్యాజ్యాలకు ముగింపు పలుకుతూ 1995 డిసెంబరులో సుప్రీం కోర్టు ఈ పురస్కారాలను మళ్ళీ పునరుద్ధరించింది. లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కు తన 40వ యేట ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం లభించినవారిలో ఇతనే అతి పిన్నవయస్కుడు, మొట్టమొదటి క్రీడాకారుడు. కానీ 1958, ఏప్రిల్ 18వ తేదీన బొంబాయిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధొండొ కేశవ కర్వేకు అతని 100వ జన్మదినం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఆయన జీవించి ఉండగా ఈ పురస్కారం అందుకున్నవారిలో అతి పెద్ద వయస్కుడు. 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మొట్టమొదటి సారి మరణానంతరం ఈ పురస్కారాన్ని పొందాడు. ఈ పురస్కారానికి ప్రతిపాదనలు చేసే పద్ధతి లేనప్పట్టికీ, ప్రధానమంత్రి మాత్రమే రాష్ట్రపతికి ఏడాదికి గరిష్ఠంగా ముగ్గురిని మాత్రం సిఫారసు చేయవచ్చు. కానీ 1999లో ఈ పురస్కారాన్ని నలుగురు వ్యక్తులకు ప్రదానం చేశారు. భారత రత్న పొందిన వారిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 1954, చక్రవర్తుల రాజగోపాలాచారి 1954, డా.సి.వి. రామన్ 1954, డా. భగవాన్ దాస్ 1955, డా. మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1955, జవహర్ లాల్ నెహ్రూ 1955, గోవింద్ వల్లభ్ పంత్ 957, ధొండొ కేశవ కార్వే 1958, డా. బీ.సీ.రాయ్ 1961, పురుషోత్తమ దాస్ టాండన్ 1961, రాజేంద్ర ప్రసాద్ 1962, డా. జాకీర్ హుస్సేన్ 1963, పాండురంగ వామన్ కానే, 1963, లాల్ బహదూర్ శాస్త్రి (మరణానంతరం) 1966, ఇందిరాగాంధీ 1971, వీ.వీ.గిరి 1975, కే. కామరాజు (మరణానంతరం) 1976, మదర్ థెరీసా 1980, ఆచార్య వినోబా భావే (మరణానంతరం)1983, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 1987, యం.జి.రామచంద్రన్ (మరణానంతరం)1988, బి.ఆర్. అంబేద్కర్ (మరణానంతరం)1990, నెల్సన్ మండేలా 1990, రాజీవ్ గాంధీ (మరణానంతరం) 1991, సర్దార్ వల్లభాయి పటేల్, (మరణానంతరం) 1991, మొరార్జీ దేశాయి 1991, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ (మరణానంతరం) 1992, జే.ఆర్.డీ. టాటా (1904–1993) 1992, సత్యజిత్ రే 1992, సుభాష్ చంద్ర బోస్ (తరువాత ఉపసంహరించ బడినది) 1992 ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 1997 గుర్జారీలాల్ నందా 1997, అరుణా అసఫ్ అలీ (మరణానంతరం) 1997, ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 1998. సి.సుబ్రమణ్యం 1998, జయప్రకాశ్ నారాయణ్ 1998, రవి శంకర్ 1999, అమర్త్య సేన్ 1999, గోపీనాథ్ బొర్డొలాయి 1999, లతా మంగేష్కర్ 2001, బిస్మిల్లా ఖాన్ 2001, భీమ్ సేన్ జోషి 2008, సచిన్ టెండూల్కర్ 2014, సి. ఎన్. ఆర్. రావు 2014, మదన్ మోహన్ మాలవ్య 2015, అటల్ బిహారీ వాజపేయి 2015, ప్రణబ్ ముఖర్జీ 2019, నానాజీ దేశముఖ్ 2019, హజారిక 2019 తదితరులు ఉన్నారు.


# హరికథా పితామహుడు ఆదిభట్ల



తెలుగువారి కళాసాహిత్య సంగీత చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన అపురూప కళారూపం హరికథ. కేవలం ఒక్క కళాకారుడు సంగీత, సాహిత్య, నృత్య, అభినయ కళాభినివేశంతో మృదంగం, వయోలిన్ వాద్య సహకారంతో శ్రోతలను ఆధ్యాత్మిక, కళాసాగరంలో ఓలలాడించే కళారూప సృష్టి హరికథ. సంగీతం, సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి 'హరికథా పితామహులుగా, కథావాగ్గేయకారులు'గా ప్రఖ్యాతిగాంచారు ఆదిభట్ల నారాయణదాసు. ఆయన ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి నారాయణదాసు హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు చేర్చారు. మూడింటి కలయికకూ భక్తి అనే భావం ప్రాణంగా హరికథలు రచన చేసి, తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. హరికథ' అనే పేరువింటే నారాయణదాసు, నారాయణదాసుగారు పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రములలో వెంటనే స్ఫురిస్తాయి. నారాయణదాసుగారు జగత్ప్రసిద్ధులైన హరికథ పితామహులు, కారణ జన్ములు, విద్వత్కవీంద్రులు, భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, రక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది తమను దర్శించిన వారికీ, విన్నవారికీ, శుశ్రూష ఒనర్చినవారికీ వాటిని ప్రసాదించిన మహానుభావులు. వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞులు. సంగీత, సాహిత్య, కవితా, నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణులు, కళాప్రపూర్ణులు, సర్వస్వతంత్రులు. శృంగారరస భరితులు, సరస్వతీ అంశ సంభవులు, గాన గంధర్వులు. హరికథారచనకు, ప్రచారానికి మార్గదర్శకులు. పంచముఖి, షణ్ముఖివంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానంచేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసులు. సహజ పాండిత్య మండితులై సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆది విద్యలలోబీ సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దూ, పారసీకము, అరబ్బీ భాషలయందు అసమానమైన పాండిత్యమును సంపాదించారు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మను పండితుల మెప్పు పొందారు. ఋగ్వేదాన్ని స్వర సహింతంగా అచ్చ తెనుగు లోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలియచేసారు. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా తెలుగులోకి అనువదించారు. ఆయన గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్ స్పీకర్లు సహజంగానే అమరి ఉన్నాయంటారు. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతలకైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం ఉండేదట.శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగష్టు 31న ఆంధ్రప్రదేశ్ లోని నాటి పార్వతీపుర సమీప అజ్జాడ అనే గ్రామంలో (ప్రస్తుతం విజయనగరం జిల్లా) వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జన్మించారు. ఆయన అసలు పేరు సూర్య నారాయణ. హరికథకుడిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణ దాసుగా మార్చుకున్నారు. ఏకసంధాగ్రహిగా, చిరు ప్రాయంలోనే పద్యాలు, శ్లోకాలు విని కంఠస్థం చేసేవారు. కేవలం ఐదేళ్ళ వయసులో నే భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవారట.హరికథ అంటే ఏమిటో తెలియని కాలంలో తెలుగు రాష్ట్రములలో దాన్ని రుచి చూపడమేకాక పలువురికి ఉపదేశించిన మహెూపాధ్యాయులు. కవిత్వం చెప్పే నైపుణ్యంకూడా ఉండేది. పోతన భాగవతము వలన ప్రభావితులై, ఎన్నో హరికథలను రచించారు. కథాకాలక్షేపము విలక్షణ మైనది. స్వవిరచిత కథతో,

కవిత్వము, పాటలతో పామరులను సైతం చమత్కారమగు మాటలతోను మెప్పించేవారట. మైసూరు మహారాజు దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పుపొంది సన్మానాలు అందుకొన్నారు. మహారాజు గాత్రాన్ని ఫోనో గ్రాముద్వారా రికార్డు చేయించుకొని తరచూ వినేవారట. విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవిలో 17 ఏళ్లు పని చేశారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణము, గజేంద్ర మోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, భీష్మ చరిత్రము, సావిత్రీ చరిత్రము, యదార్థ రామాయణము మున్నగు హరికథలు, హరికథలు రచించారు. పెక్కు శతకములను (శ్రీరామచంద్రశతకము, కాశీ శతకము), కావ్యములను (ఉమర్ ఖయాం, బాటసారి), జగజ్జ్యోతి అనే వేదాంత గ్రంథమును, తారకమను శృంగార ప్రబంధమును, 'నవరసతరంగిణి' అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించినారు. భారత కోకిల' సరోజినీదేవి నాయుడు, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాకూర్, సుప్రసిద్ధ గాయనీమణి జానకిబాయీ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న ప్రతిభాశాలి. ఆయన రచించిన 'జానకీ శపథం' (ఉత్తర రామచరిత్ర) హరికథ ఒక సంగీత కళాఖండం. అందులో ఆయన పూర్వాంగ, ఉత్తరాంగములకు చెందిన 35 రాగాలను తీసి, వాటిలో కీర్తనలు వ్రాసారు. ఆ కీర్తనలు గానం చెయ్యడం సామాన్య సంగీత కళాకారులకు కష్ట సాధ్యం. కలకత్తానుండి కన్యాకుమారి వరకు దాసు దేశ పర్యటనలు చేసేవారు. చిన్న గ్రామాలు, పట్టణములు, సంస్థలు విద్వత్సభలలో, దేవాలయాలలో, రాజ దర్బారులలో, అంతఃపురాలలో దాసుగారు చేసిన హరికథా కార్యక్రమాలు వేలకువేలు ఉన్నాయి. సామాన్యులు మొదలుకొని ప్రతిభావంతులు, అష్టావధాన శతావధానులు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, కాశీ కృష్ణమాచార్యులు, జంధ్యాల పాపయ్యశాస్త్రి, సర్వేపెల్లి రాధాకృష్ణ (రాష్ట్రపతి)... ఒక్క రేమిటి అన్ని వర్గాల వారు వేలాద దాసుగారి హరికథా గానానికి, కవితాశక్తికి, సంగీత – లయల పాండిత్యానికి, ముగ్ధులై ఆనందిచేవారట. సుమారు ఆరున్నర దశాబ్దాల సంగీత, సాహిత్య, హరికథా కళా ప్రస్థానంలో ఆయన అందుకోని సన్మానం లేదేమో. రాజ సన్మానాలూ, పౌర సన్మానాలూ, బిరుదు ప్రదానాలూ, గజారోహణలు, సువర్ణ ఘంటాకంకణ ధారణలూ, గండపెండేర ధారణలూ ఇలా ఎన్నెన్నో గౌరవాలు ఆయనకు లభించాయి. దైవ సంకల్పమో, యాదృచ్ఛికమో గాని, త్యాగరాజు మరణించిన తిథి పుష్య బహుళ పంచమినాడే, 1945 జనవరి 2న, నారాయణ దాసు దేహాన్ని వదలి వెళ్లడం విశేషం.

# త్యాగానికి ప్రతిరూపం బత్తిని



బత్తిని మొగిలయ్య గౌడ్ ఓరు గల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు. బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగి లయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగి లయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్య సమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కతూ వ్యవ సాయం చేసేవారు. గౌడ్ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో, నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతి రేకత ఉండేది.స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీ యాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించ బడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవ కుండా చేసే సాహసోపేత కార్య క్రమమే. వరంగల్ కోటలో దేశభక్తి ప్రేరితులు అయిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్, సంగరబోయిన కనకయ్య, సంగరబోయిన మల్లయ్య, నరిమెట్ల రామస్వామి, వద్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్య తదితరులు జెండా వందన కార్య క్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించే వారు. స్టేట్ కాంగ్రెస్, కార్యకర్తలందరికి రహస్యంగా నైనా జెండా ఎగుర వేయాలనే ఆదేశా లిచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యసమాజ్ కార్యకర్తలు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసే వారు. 11 ఆగస్టు 1946 ఆదివారం రోజు ఉదయం7.30 గంటలకు వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చి, కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి.హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్య క్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవాచారి జెండాను ఎగురవేయగా, త్రివర్ణ పతాకం వందనం చేసి పిల్లలు పెద్ద లంతా జై కొట్టారు. అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయాయులు మారణా యుధాలతో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వ ర్యంలో, జెండా ఎత్తిన నాయకులను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ జెండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసి, కోపం కట్టలు తెంచుకున్న రజాకార్లు, జెండాను దించి తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వెళ్లారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన హయగ్రీవ చారి, భూపతి కృష్ణమూర్తి, పంచాయతి హవల్దారు కె.సమ్మయ్య, వెంకట్రాం నర్సయ్య, యం.యస్.రాజలింగం వీరందరూ బత్తిని రామస్వామి ఇంట్లో కూడి, భవిష్యత్తు జెండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గురించి చర్చించు కుంటున్నారు. ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్ళి వాళ్లను చంపే ప్రయత్నం చేసారు. లోపల ఉన్న భూపతి కృష్ణమూర్తి కాంపౌండ్ కు గొళ్లెం పెట్టగా, రజాకార్లు రాళ్ళతో ఇంట్లోని వాళ్ళ మీద దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి, జెండా ఎత్తిన నాయకులందరిని చంపాలని చూసారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య, అనంతరం తాళ్లెక్కడానికి తాటి వనానికి వెళ్లాడు. మొగిలయ్య భార్య లచ్చవ్వ 15 రోజుల బాలింత, పురిటి బిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య భార్య లచ్చవ్వ, తల్లి చెన్నమ్మ ఈ దాడితో భీతిల్లి పోయారు. శని గారం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగు తీసాడు. ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయే ట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వాజా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని పదునైన కత్తిని తీసి, మెరుపులా రజాకార్ల మూకపై పడి యుద్ధం మొదలు పెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, రజాకార్లంతా చీమల పుట్ట చెదిరి నట్లుగా చెదిరి పోయారు. రజాకార్లు తిరిగి మొగిలయ్య పై మూకుమ్మడిగా రెండవ మారు దాడికి పాల్పడ్డారు. రెండవసారీ మొగిలయ్య వారిని తరిమివేశాడు, కానీ మూడవసారి దాడిలో ఖాసీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు, మొగిలయ్య తన శత్రువును నరకడానికి తన ఎత్తిన కత్తిని తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా భావించిన షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద పొడిచాడు. అలా రజాకార్ల మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడైనాడు.మొగిలయ్యను చంపిన ఖాసీం షరీఫ్ ని అతని అనుయాయులు, తమ భుజాలపై మోస్తూ ఇప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలుకా దార్ (కలెక్టర్) అబ్దుల్ మొహిత్ మిల్ ఎదురేగి, హంతకు డైన ఖాసీం షరీఫ్ కు పూలమాల వేసి ఆలింగనం చేసుకున్నాడు. జెండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి, త్యాగనిరతి కి ప్రతిరూపంగా నిలిచి, 25 సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య స్మృతి చిరస్మర ణీయంగా మిగిలి పోవాలని వరంగల్ నడిబొడ్డున గల జె.పి.ఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసారు.

# ప్రజాసేవే నా జీవిత లక్ష్యం. ప్రజలకు ఆండగా, అందరివాడి గానే ఉంటా..





**డాక్టర్ రేగేటి షణ్ముఖరావు..**

**పాతపట్నం జనవరి 01, ప్రజా జ్యోతి న్యూస్.** ప్రజా సేవే తన జీవిత లక్ష్యం అని సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ రేగేటి షణ్ముఖరావు అన్నారు. బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆయన స్థానిక సిహెచ్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిరాడంబర రాజకీయ నాయకుడిగా పేరుపొందిన డాక్టర్ జయప్రకాష్ నారాయణ స్థాపించిన లోక్ సత్తా పార్టీలో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నేను నేటికీ రాజకీయాలను సేవకు మార్గంగానే భావించానని, ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నానని, ప్రజా ప్రయోజనాలను నెరవేర్చడమే నా జీవిత లక్ష్యంమని అన్నారు. రాజకీయాల్లో అందరివాడు గానే ఉన్నానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు పాతపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు అవుననే సమాధానం చెప్పారు. మన పాతపట్నం ప్రజలు ఆశీర్వదించాలని పాతపట్నం మేజర్ పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేస్తానన్నారు.నేను రాజకీయాలకు కొత్త కాదని ప్రజలకు ఏ అవసర మొచ్చినా అందుబాటులోనే ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాతపట్నం గ్రామ పెద్దలు ఎరుకోల వెంకటరమణ, మజ్జి భుజంగరావు, మాజీ పోలీసు అధికారి శివాజి రెడ్డి, సీనియర్ రాజకీయ వేత్త గంగు వాసు, బాడన తాతబాబు, కొంచాడ బాబురావు, మంగి రామారావు, ఎస్సీ సంఘ నాయకులు తొగిరి లక్ష్మీనారాయణ, కామరాజు, ఎడ్ల గోవిందరావు అప్పారావు, అప్పన్న, బొమ్మాలి. వెంకటరమణ, వెంకటరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖరావానికి భారీ ఎత్తున తరలి వెళ్లేందుకు

# సిద్ధం అవుతున్న సిరిపురం అనుచ వర్గం.



**పాతపట్నం జనవరి01, ప్రజా జ్యోతి న్యూస్..** జనవరి 5న విజయవాడలో జరగనున్న హైందవ శంఖరావానికి పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీనేత సిరిపురం తేజేశ్వరరావు నేతృత్వం లో ఆయన అనుచర వర్గం భారీ ఎత్తున వెళ్లేందుకు ముమ్మరఏర్పాట్లు చేస్తున్నారు. సిరిపురం భారతీయ జనతాపార్టీ లో చేరిన తర్వాత విజయవాడలో రాష్ట్రీయస్వయం సేవక్ సంఘ్ (ఆర్ యస్ యస్) నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు ఆయన అనుచరులు ముమ్మర ఏర్పాట్లుచేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కి మనుగడలేని సమయంలో సిరిపురం ఆపార్టీలో చేరి సభ్యత్వనమోదు లో జిల్లాలో ద్వితీయ స్థానానికి చేర్చడంగమనార్హం.ఒక మారు మూల ప్రాంతం అభివృద్ధి లో వెనుకబాటు లో ఉన్న పాతపట్నం నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీకి నేనున్నాను అంటూ స్థానికుడుగా కృషి చేసి పార్టీకి జీవం పోసి జిల్లా చిత్ర పటంలో ద్వితీయ స్థానం లో పాతపట్నం నిలిచే లా చేసిన సిరిపురం కృషి అభినందనీయం. ఈ నేపథ్యం లో సిరిపురం బీజేపీ లో చేరిన తర్వాత మొట్టమొదటి సారిగా జరుగుతున్న హైందవ శంఖరారావానికి పెద్దఎత్తున తరలి వెళ్ళ డానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల వారిగా పార్టీ సంస్థాగతంగా పునర్నిర్మాణం కొనసాగుతోంది. నియోజకవర్గం లో మొత్తంమీద రెండు వందలకు పైగా బూత్లు ఉండగా సగానికి పైగా బూత్ కమిటీలు నిర్మాణం చేశారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డబ్బై ఏళ్లు పూర్తయినా హిందూ దేవాలయాలు స్వతంత్ర్య పొందలేదని, దేవాలయాల్లో అన్యమతస్తులు, ఉద్యోగులుగా, వ్యాపారస్టులుగా పనిచేస్తున్నారని దేవాలయాల సంపదలు ఆస్తులు, ఆభరణాలు,భూములు అన్యక్రాంతమౌతున్నాయని, దేవాలయాలు రాజకీయ పునరావాస కేంద్రాలుగామార్చారని, దేవాలయాలు హిందూ సమాజం దాడులకు గురౌతున్నాయని, వీటి ఆదాయాలను దేవాలయాల అభివృద్ధి కి వినియోగించ కుండా పాలనా పరమైన కార్యక్రమాలకు రాజకీయ పార్టీలు వినియోగిస్తున్నాయని ఆర్ యస్ యస్ ప్రచారంచేస్తున్నది. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కోసం పోరాటానికి విజయవాడ లో జనవరి 5 ఏర్పాటు చేస్తున్న హైందవ శంఖరావానికి పాతపట్నం నియోజకవర్గం నుండి బీజేపీ నేత సిరిపురం అనుచరులు భారీ ఎత్తున తరలి వెళ్లేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్టు పార్టీ వర్గాలు తెలియజేస్తున్నాయి.

## నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ

# కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది



గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: ఈరోజు సిపిఎం పార్టీ గుంటకల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మస్తాన్ పేట, సిఐటియు కాలనీ, రామిరెడ్డి కాలనీ, తిలక్ నగర్, బస్టాండ్ సర్కిల్, భాగ్యనగర్, సిద్ధార్థ నగర్, ఫోటర్ లైట్. మొదలగు కాలనీలలో తోపాటు మున్సిపాలిటీ, ఆటో, తోపుడు బండ్లు, ఇతర కార్మికులకు, ప్రజలకు కరపత్రాలు పంచడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు.. మాట్లాడుతూ మనమంతా భారతీయులం. హిందు, ముస్లిం, క్రైస్తవులు ఎవరైనా భరతమాత ముద్దుబిడ్డలమే. దేశ సమైక్యత,మతసామరస్యం వెల్లివిరియాలి.. స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, ప్రగతి బాటలో ముందడుగు వేద్దాం 2024 సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పైన అనేక భారాలుమోపుతున్నారు, నిరుద్యోగ సమస్య పెరుగుతున్నది ముఖ్యంగా మన ప్రాంతం కరువు ప్రాంతం మన జిల్లాకి ప్రత్యేక ప్యాకేజీ, బుందేల?ండ్ తరహాలో ఇస్తామని కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చి మాట తప్పింది వీటిని సాధిస్తామని మాటిచ్చి గతంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మాట తప్పింది. ఇప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అదే పని చేస్తున్నది గత ప్రభుత్వ విధానాలే ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది కావున ఈ కొత్త సంవత్సర కాలవంతయు ఉద్యమాల కాలమే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ ఉద్యమాలలో ప్రజలు, కార్మికులు, రైతులు మనమంతా సమైక్యంగా పాటుపడదాం.. ఈ సమైక్యతకు మిగీతం కలిగించే ఏ ఉద్దేశ పూరిత భావద్వేగాలను మన దరి చేరకుండా తెలుగుజాతి మనది నిండు వెలుగు జాతి మనది అని మనలో ప్రతి ఒక్కరు గర్వపడేలా నడుద్దాం గడప లోపల కులం, మతం గడప దాటితే భారతీయులం అన్న సహోదర భావంతో ముందడుగు వేద్దాం అని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు.. జగ్గిలి రమేష్, కసాపురం రమేష్,సురేంద్ర, కమిటీ సభ్యులు షబ్బీర్,అబ్దుల్లా, ఓబులేసు,సూరి, జాకీర్, రామునాయాక్,%ాఖవీ% భాషా,ఖాదర్,ప్రాసాద్,రాము, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితులను కలుస్తున్నానని ఆనందం





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు 2005 బ్యాచ్ హైస్కూల్ నందు చిన్ననాటి స్నేహితులు అలనాటి జ్ఞాపకాలతో కొద్ది రోజుల్లో కలుసుకోవడం జరుగుతుంది అందువలన ఆ స్నేహితులు అందరికీ తెలియజేయడమేమనగా రేపు అనగా 4వ తారీఖు దిమ్మగుడి హై స్కూల్ నందు మీటింగ్ జరుగుతున్నది కొద్ది రోజుల్లో అందరూ ఆనందంగా ఆనాటి జ్ఞాపకాలతో కలశాలని అందరినీ కోరుకుంటున్నాను అందరు బాగుండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను ఇట్లు మీ చిన్ననాటి స్నేహితుడు సుబ్బు ప్రజా జ్యోతి విలేకర్. అండ్. పామిడి మండలం హ్యూమన్ రైట్స్ చైర్మన్

## పిడి లక్ష్మీ బ్యాంక్ నందు బ్యాంక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**గుంతకల్లు జనవరి ఒకటి ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** పట్టణంలోని నూతనంగా ప్రారంభమైన పిడి లక్ష్మీ బ్యాంక్ నందు బ్యాంక్ మేనేజర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రేవ్ మహిళా అధ్యక్షులు జింకల సరస్వతి మాట్లాడు తూ బ్యాంకు ప్రజల ఆర్థిక అవసరాలను తీరుస్తూ దినదినాభివృద్ధి చెందాలని అలాగే బ్యాంకు సిబ్బంది, తమ అంకిత భావంతో పేద ప్రజలు ఆర్థికంగా ఉన్నతమైన స్థితి కి చేరడానికి పట్టుదలతో కృషిచేసి బ్యాంకు కి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి బ్రాంచ్ మేనేజర్ వీరాంజనేయులు,వజ్రకరూర్ బ్రాంచ్ మేనేజర్ సాదిక్ వలి, కంప్యూటర్ ఆపరేటర్ మౌనిక,మార్కెటింగ్ ఆఫీసర్స్ జింకల వేణుగోపాల్,పోలికి లక్ష్మీనారాయణ,రుక్సానా, శాంతయ్య,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గృహంలో నూతన సంవత్సర వేడుకలు..



**కొత్తూరు,జనవరి01, ప్రజా జ్యోతి న్యూస్..** లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తులసీ వర ప్రసాదరావు ని 5 మండలాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు వేల సంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మీడియా మిత్రులు.




**పాతపట్నం జనవరి01, ప్రజా జ్యోతి న్యూస్..** మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా పాతపట్నం మీడియా మిత్రులు మాజీ ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ ఆర్.శ్రీధర్,జి.శ్రీను, కె.మోహనరావు, సంతోష్ పట్నాయక్, గోపిపట్నాయక్, కొట్ని.శ్రీను,సుధాకర్, క్రిష్ణభగవాన్, రావాడ. అశోక్,సోమేశ్వరరావు,అనిల్,శ్రీనివాసరావు అప్పన్న పలువురు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ రమాదేవికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన దండోరా నాయకులు

**గుంతకల్లు జనవరి 1 ప్రజాజ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** 2025 నూతన సంవత్సరం



సందర్భంగా బుధవారం గుంతకల్లు తాసిల్దార్ కార్యాలయం నందు మాదిగ దండోరా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాదిగ పట్టణ కార్యదర్శి జై థామస్ తాసిల్దార్ రమాదేవి ని కలిసి పూల భూకే ఈ చ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి నూతన ప్రభుత్వంలో నూతన సంవత్సరంలో దళిత బహుజనుల సంబంధించిన రెవెన్యూ సమస్యలు పెండింగ్ పెట్టకుండా పరిష్కరించి బహుజన సమాజానికే సహాయ పడాలని,పూలే అంబేద్కర్,కాన్సిరాం, ఆశయం కోసం అధికార యంత్రాంగం సహకరించాలని కోరడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు, శ్రేయోభిలాషులు.



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** నూతన సంవత్సరం దినోత్సవం సందర్భంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ నివాసానికి శుభాకాంక్షలు తెలపడానికి కార్యకర్తలు ,శ్రేయోభిలాషులు మరియు కార్యకర్తలు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలపడానికి ఆయన నివాసానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గం వ్యాప్తంగా నా నివాసానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి మరియు చరవాణి ద్వారా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసిన తెదేపా మరియు కూటమి శ్రేణులకు మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు మరియు ప్రభుత్వ అధికారులకు,అన్నదమ్ములకి, అక్క చెల్లమ్మలకి , మీ ప్రేమ ఎల్లప్పుడు మాపై ఉండాలని, ఈ నూతన సంవత్సర సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా.

## నూతన సంవత్సరం ప్రతీ ఇంట సంతోషాన్ని నింపాలి

**తమ్మినేని కు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన పార్టీ శ్రేణులు**





**పొందూరు ( ఆమదాలవలస), జనవరి 1:** 2025 నూతన సంవత్సరం ప్రతీ ఇంట సంతోషాన్ని నింపాలని మాజీ స్పీకర్ , శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఆమదాలవలస పరిధిలో పార్టీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్,రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ , నాయకులతో కలిసి తమ్మినేని కు పుష్పగుచ్చం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీ లు , ఎంపిటిసిలు , సర్పంచులు , నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి తమ్మినేని కు శుభాకాంక్షలు వెల్లువ తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ.. ఆత్మీయ స్వాగతం పలుకుతూ,ప్రతి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ అన్ని ప్రాంతాలు , అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ది పథంలో పయనించేందుకు కృషి చేస్తూ ప్రజల సమస్యల పట్ల పోరాటం చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండలానికి సంబంధించిన మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , ఉప ఎంపీపీ వండాన వెంకట రావు , సూరపు నాయుడు ,నాలుగు మండలాల నాయకులు , కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## చింతాడ రవికుమార్ కు శుభాకాంక్షలు వెల్లువ

**– శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన జనసంద్రం**



**ఆమదాలవలస , జనవరి 1:** 2025 నూతన సంవత్సరం సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్ కు నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు , సర్పంచులు , ఎంపిటిసిలు, వివిధ హోదాల్లో గల నాయకులు, కార్యకర్తలతో పాటు పొందూరు పి. ఎ.సి.ఎస్ మాజీ డైరెక్టర్ , గోకర్ణ పల్లి సర్పంచ్ ప్రతినిధి అందరూ కలిసి ఆమదాలవలస లో పార్టీ కార్యాలయం వద్ద చింతాడను శాలువాతో సత్కరించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 2025 లో ప్రతీ ఇంటింటా ఆనందం , ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని, నూతన సంవత్సరం ప్రజలందరి జీవితంలో సరికొత్త మార్పులను తీసుకురావాలని ఆకాక్షించారు. కూటమి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైన నేపథ్యంలో ప్రతీ ఒక్క హామీని అమలు చేసే దిశగా వైసిపి చేస్తున్న కార్యక్రమాలలో ప్రతీ ఒక్క కార్యకర్త భాగస్వాములు కావాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలని తెలిపారు.

## పేరాడ తిలక్ కు శుభాకాంక్షలు తెలిపిన దుంపల రామారావు





**శ్రీకాకుళం ,జనవరి 1,ప్రజా జ్యోతి న్యూస్:** నూతన సంవత్సరం 2025 నేపథ్యంలో టెక్కలి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త పేరాడ తిలక్ కు వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు నాయకులతో కలిసి తిలక్ కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు ఉద్యమాలతోనే సాధ్యం.



పోడూరు, జనవరి 1,ప్రజాజ్యోతి న్యూస్.ప్రజా సమస్యలు ఉద్యమాలతోనే సాధ్యం అని సిపిఎం జిల్లా నాయకులు పిల్లి ప్రసాద్ అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో బుధవారం పార్టీ గ్రామ కార్యదర్శి కొప్పర్తి నరసింహమూర్తి అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా నాయకుడు ప్రసాద్ మాట్లాడుతూ 2025 కొత్త సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయడంపై దృష్టి సారించాలన్నారు. సమావేశానికి ముందు కామ్రేడ్ కొప్పర్తి సూర్యనారాయణ విగ్రహానికి పార్టీ సీనియర్ నాయకులు తాళాబత్తుల గాంధీ కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కిలారి సాంబమూర్తి, చివటపు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ టీం కి శ్రీనివాస్.



**పోడూరు జనవరి 1,ప్రజాజ్యోతి న్యూస్.** రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ టీం కి పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన గుబ్బల శ్రీనివాస్ సెలెక్ట్ అయినారు. ఈసందర్భంగా బుధవారం గ్రామస్తులు, మిత్రబృందం ఆధ్వర్యంలో అభినందన సత్కారం కార్యక్రమం లో మాజీ సొసైటీ అధ్యక్షులు దేవల్ల ప్రసాద్ , మాజీ సర్పంచ్ పాలవలస తులసిరావు, వార్డ్ మెంబర్ గూడూరి తారకరామారావు, గ్రామ పెద్దలు పితాని శ్రీనివాస్, చెల్లబోయిన వెంకట్రావు, పాటి వెంకటేశ్వర రావు, పాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శ్రీనివాస్ ను అభినందించి సత్కరించారు.

## ప్రజలందరి జీవితాల్లో నూతన సంవత్సరంలో మార్పు రావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..





**పాతపట్నం జనవరి01, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి శుభాకాంక్షలు తెలియజేయుటకు అభిమానులు ప్రజలు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు ఉదయం నుండి 7గంటల నుండే పోటెత్తారు. అందరి మధ్యలో ఎంజీఆర్ 2025 నూతన సంవత్సర వేడుకలో భాగంగా కేక్ కట్ చేశారు.వేలాది మంది నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు ఇచ్చి సాలువతో సన్మానించి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు అభిమానులకు,అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలని సుఖసంతోషాలు వారి జీవితాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు..అనంతరం శ్రీకాకుళం బయలుదేరి కేంద్ర, రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు..

## ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే లక్ష్యం

**నూతన సంవత్సర ప్రతీ ఇంట సంతోషాన్ని నింపాలి**

**ఎమ్మెల్యే కూన రవికుమార్**

**రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన పార్టీ శ్రేణులు**



**పొందూరు ,జనవరి 1 :** ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆమదాలవలస పార్టీ కార్యాలయం వద్ద న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. పొందూరు మండలానికి సంబంధించిన నాయకులు , కార్యకర్తలు ,అధికారులు తరలివచ్చి రవికుమార్ కు, రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలు , నాయకులు అందజేసిన సహకారం ,పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి మరువలేనిదన్నారు. వైసిపి హయంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం కావడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల్లో భరోసా మొదలైందన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతుందని పేర్కొన్నారు. వితంతువులకు , వికలాంగులకు , వృద్దులకు , కళాకారులకు సకాలంలో సామాజిక ఫించన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల పార్టీ అధ్యక్షుడు చిగిలపల్లి రామ్మోహన్ , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , జిల్లా ప్రధాన కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ రే గిడి లక్ష్మి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక , చోళ శ్రీనివాస రావు,డాక్టర్ సునీల్ కుమార్ , ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు , వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ , పలువురు నాయకులు ,అధికారులు కార్యకర్తలు, అభిమానులు , పాల్గొన్నారు

## ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభ లో డాక్టర్ పాండ్రంగి శారదకు ఘన సత్కారం..





**పాతపట్నం జనవరి01, ప్రజా జ్యోతి న్యూస్..** 6వ ప్రపంచ తెలుగు మహాసభలు సందర్భంగా తెలుగు భాషా ప్రేమికులు మండలి బుద్ధప్రసాదు, ద్విభాషా కోవిధులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాదు, తెలుగు భాషా అభిమానులు గుత్తికొండ సుబ్బారావు, తెలుగుజాతి ఆరాధకులు మూల స్తంబాలుగా నిలిచారు. సుజనాచౌదరి అండదండలతో దాతల ఉదారగుణంతో కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో కె.బి.యన్ కళాశాల నారాయణరావు దాతృత్వంతో వేదికైంది. తెలుగు రాష్ట్ర,రాష్ట్రేతర ప్రాంతాల నలుమూలల నుండి ప్రతినిధులు తరలివచ్చారు,అతిరథ మహారథులు ముఖ్య అతిథులుగా వచ్చారు.నిర్వాహకులు వారికి సాదర స్వాగతం పలికారు, తెలుగు భాష ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరాలని ఉత్తేజ కరమైన వ్యా సంపుటి మార్పుతో పాటు కలం, పుస్తకం, జ్ఞాపిక, కార్యక్రమాల పట్టికలో కూడిన సూచికల కానురల సంచి అందరికీ అందచేసారు, అతిరథ మహారధులు ముఖ్య అతిథులుగా తరలివచ్చారు,ప్రారంభోత్సవంలో అద్భుతమైన ప్రసంగాలు,అమూల్యమైన సందేశాలు,తెలుగు భాషా సదస్సులు, కవితా పఠనాలు, పుస్తకాల ఆవిష్కరణలు, వ్యాసాలు, పరిశోధనలు, కవితా పఠనలపై శిక్షణ తరగతులు, పర్యావరణ పరిరక్షణ పై యువ కిశోరాల కవితా ప్రవాహాలు, అల్పాహారాలు, రుచికరమైన విందు భోజనాలు కొసరి కొసరి వడ్డనలు, రెండురోజుల తెలుగు పండుగలో వెల్లివిరిసాయి, ఆనంద ఉత్సహాలతో, ముగింపు సమావేశంలో ఆమోదయోగ్యమైన 18 తీర్మానాలు,సాంస్కృతిక శాఖమాత్యులు కందులదుర్గే హర్షాతిరేకం, వ్యక్తం చేస్తూ తెలుగు జాతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు.రెండు రోజుల తెలుగు పండుగలో ఆనంద ఉత్సాహాలు, తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ ఒడిస్సా రాష్ట్రంలో గజపతి జిల్లా పర్లాకిమిడిలో ఉన్న ఉత్కళ తెలుగు సాహితి వేదిక ద్వారా తెలుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్ పాండ్రంగి శారదను ప్రపంచ మహాసభలకు విచ్చేసిన కవులు అభినందిస్తూ షీల్డ్, సర్టిఫికెట్ ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.

## న్యూ ఇయర్ వేడుకలో ఎమ్మెల్యే ఎంజీఆర్.

**ప్రజలందరి జీవితాల్లో నూతన సంవత్సరంలో మార్పు రావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే ఎంజిఆర్.**





**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 1:** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు మామిడి గోవిందరావు కి శుభాకాంక్షలు తెలియజేయుటకు అభిమానులు ప్రజలు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పోటెత్తారు. అందరి మధ్యలో ఎంజీఆర్ 2025 నూతన సంవత్సర వేడుకలో భాగంగా కేక్ కట్ చేశారు.వేలాది మంది నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు ఇచ్చి సాలువతో సన్మానించి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు అభిమానులకు,అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలని సుఖసంతోషాలు వారి జీవితాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు.

## ఘనంగా కత్రిమల చెన్నకేశవరెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి**

**అయ్యప్ప స్వాములకు అన్నదానం**

**చెన్నకేశవరెడ్డి ని గజమాలతో సత్కరించిన సాకే ఓబులేసు**



వైసిపి నేత మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సాయి ఫర్టిలైజర్స్ షాప్ నందు ఘనంగా నిర్వహించారు. పెన్నా నది ఒడ్డు గల సాయిబాబా దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు చెన్నకేశవరెడ్డి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు వైసిపి నాయకులు,కార్యకర్త ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలలో కత్రిమల చెన్నకేశవరెడ్డిని సాకే ఓబులేసు గజమాలతో సత్కరించారు. అనంతరం చెన్నకేశవరెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయనతో పాటు జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ, నేనున్నాను అన్న భరోసాను ప్రజల్లో నింపి ప్రజల కోసం పనిచేస్తారని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని సాకే ఓబులేసు కోరారు. ఈ కార్యక్రమంలో మూలి నాగేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామచంద్ర, రామ్మోహన్ రెడ్డి, కాసిం,రజాక్, గౌస్,మహేశ్వర్ రెడ్డి, సూరి, గొర్ల సుంకన్న, మధుసూదన్ రెడ్డి,గోపాల్,ఓబులేసు, నాగేష్ యాదవ్, సురేంద్ర, జాఫర్ తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పి సి ఆర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన సచివాలయం సిబ్బంది.



**జీలుగుమిల్లి.. జనవరి.. 1 (ప్రజాజ్యోతి న్యూస్ రిపోర్టర్)** జీలుగుమిల్లి మండలం కేంద్రంలో తాటియకుల గూడెం పంచాయితీ లో సచివాలయం సిబ్బంది జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్ ను సచివాలయం సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వ అధికారులకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్య పరిరక్షించుకోవాలని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం నియోజవర్గ అభివృద్ధి కొరకు ఎప్పుడు ముందడుగు ఉంటుందని ఆయన చెప్పడం జరిగింది . ఆయన సచివాలయం సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, పంచాయతీ ప్రెసిడెంట్ వనమా రాంబాబు, జనసేన పార్టీ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ పి.అక్కమ్మ, డిజిటల్ అసిస్టెంట్ బి.వరలక్ష్మి, యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ కే. కళ్యాణి, ఏఎన్ఎం కే.ఆదిలక్ష్మి, వి ఏ ఎం కనకదుర్గ, తదితరులు శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ంర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన 2025 నూతన సంవత్సరం వేడుకలలలో బాపట్ల నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బీజేపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం జనసేన బీజేపి శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సారి గౌరవ శాసనసభ్యుల వారి పిలుపు మేరకు మెజారిటీ భాగం ప్రజలు అధికారులు పూలదండలు బొకే లకు బదులుగా విన్నూతంగా నోట్ బుక్ లు పెన్నులు ఇచ్చి గౌరవ శాసనసభ్యులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎమ్మెల్యే సత్య ప్రభ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ప్రత్తిపాడు,ఏలేశ్వరం శంఖవరం,రౌతులపూడి మండలాల నుండి కూటమి నాయకులు,వరుపుల రాజన్న అభిమానులు, వివిధ శాఖల అధికారులు వేల సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.ప్రత్తిపాడు లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్తిపాడులో తన భర్త దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రత్తిపాడు వారి ఇంటి వద్ద ఏర్పాటు సభావేదికపై కుటుంబ సభ్యులతో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభించారు. నియోజవర్గ నలుమూలల నుండి నుండి పెద్ద సంఖ్యలో రాజా కుటుంబ అభిమానులు,ఎన్డీఏ కూటమి శ్రేణులు,ప్రజలు, మరియు వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఎక్కువగా భోజనం స్టాల్స్ ఏర్పాటు చేసి విందు ఏర్పాట్లు చేశారు.

## ముదునూరి నివాసం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వైసిపి నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.నియోజకవర్గ వైసీపీ నాయకులు,కార్యకర్తలు బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని ముదునూరికి పుష్పగుచ్చాలు అందజేసి, భారీ గజమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు ముదునూరి అభిమానులు హాజరవ్వడంతో వివిధ రకాల వంటకాలతో విందు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ అన్ని రకాలుగా కలిసి రావాలన్నారు.ప్రజలందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ముద్రగడ ఇంటి వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**కిర్లంపూడి, ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇంటి వద్ద నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ప్రత్తిపాడు,పిఠాపురం నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు,రావడంతో ముద్రగడ స్వగృహం జన సంద్రంతో కిటకిటలాడింది. ఉదయం నుండి ఆయా నియోజకవర్గాల వైసీపీ నాయకులు,కార్యకర్తలు ముద్రగడ అభిమానులు భారీగా తరలివచ్చి తమ అభిమాన నాయకుడైన ముద్రగడకు,యువ నాయకుడు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.వచ్చిన ప్రతి ఒక్కరికి విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంతో అభిమానంతో వచ్చి తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ముద్రగడ పద్మనాభం,ముద్రగడ గిరిబాబులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ముద్రగడ ఇంటికి వేలాదిగా తరలి రావడంతో ముద్రగడ ఇంటి ఎదురుగా ఉన్న సామర్లకోట,ప్రత్తిపాడు ప్రధాన ఆర్ అండ్ బి రహదారి ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంది

## తగ్గనున్న భూముల ధరలు

**విజయనగరం :** ఆంధ్రప్రదేశ్‌లో భూముల విలువ పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతానికి ఏ ఏ ప్రాంతాల్లో ఎంత పెంచాలనే విషయం ప్రస్తుతానికి ప్రభుత్వం సస్పెన్స్‌లో ఉంచింది. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, రాబోయే ప్రాజెక్టురేట్లను దృష్టిలో పెట్టుకొని రేట్లు పెంచనున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెంచాల్సిన ధరలపై ప్రభుత్వం నివేదిక కోరింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని అందుకే ప్రజలపై పెద్దగా భారం వేయకుండా ఫీజుబులిటీ ఉన్న ప్రాంతాల్లోనే భూములు రేటు పెంచబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాలతో రాష్ట్ర ఖజానా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రెవెన్యూ పెంచేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇబ్బంది లేకుండా శాస్త్రియా పద్దతిలోనే భూముల విలువల పెంచబోతున్నట్టు మంత్రి అనగాని వెల్లడించారు. అభివృద్ధి కారిడార్లు, ఇతర ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలోనే రేట్లు పెంచేందుకు మొగ్గు చూపామన్నారు. గతంలో రిజిస్ట్రేష్ రేట్లు పెంచినప్పటికీ అది శాస్త్రియంగా జరగలేదని కొన్ని ప్రాంతాల్లో భూమి రేటు కంటే రిజిస్ట్రేషన్ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. అన్నింటినీ సరి చేసి న్యాయబద్దంగా వాల్యూ పెంచుతామన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ తగ్గే ఛాన్సు కూడా ఉందన్నారు. పెరిగిన చోట 15 నుంచి 20 శాతం మాత్రమే పెంచుతామన్నారు మంత్రి ప్రస్తుతం ఉన్న భూముల క్లాసిఫికేషన్లను మారుస్తున్నారని టాక్ నడుస్తోంది. ఏరియాను బట్టి భూమికి విలువ కట్టనున్నారు. కొుత్తగా లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమిగా.. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్నవి.. వాటి వెనుక ఉున్నవి అంటు విభజించి చెప్పేవాళ్లు. ఇప్పుడు ఈ గ్రేడింగ్‌లో రెండు రకాలు వస్తాయని అంటున్నారు.

## తూర్పుగోదావరిలో రేవ్ పార్టీల కలకలం

**రాజమండ్రి, :** రేవ్ పార్టీపై సమాచారం అందడంతో.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. ఆ సమయంలో పురుషులు మద్యం సేవిస్తుండగా, మహిళలు నృత్యం చేస్తూ కనిపించారు. వెంటనే ఆ వేడుకను నిలిపివేసి, అందులో పాల్గొన్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కళ్యాణ మండపం నిర్వాకులు సత్తి బామిరెడ్డి, సత్తి రామిరెడ్డి, గుంటూరుకు చెందిన ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రంగేటి గోపాలకృష్ణ, కాకినాడకు చెందిన ముగ్గురు, రాజమండ్రికి చెందిన మరో ఇద్దరు మహిళలతో సహా నిందితులు ఉన్నారు. వీరి వద్ద మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఇందులో అందరూ డీలర్లే ఉన్నారని, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులు ఎవ్వరూ లేరని సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఏమీ దొరకలేదని వెల్లడించారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికే యువతులను ఎర వేస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరుకు చెందిన ఆర్. గోపాలకృష్ణ.. ఉమ్మడి గోదావరి జిల్లాలకు ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జక్యూటివ్‌గా పని చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాన్ని విస్తరింప చేసేందుకు.. డీలర్లను దగ్గర చేసుకుని న్యూ ఇయర్ సందర్భంగా ఈ పార్టీ పెట్టారు. డీలర్లను తీసుకొొచ్చి, ఒక యువతి, నలుగురు మహిళలను రప్పించి పార్టీ ఇచ్చారు. మద్యం తాగుతూ చిందులు తొక్కారు. పోలీసులు దాడి చేయడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్.. అది రేవ్ పార్టీ కాదని అన్నారు. రేవ్ పార్టీ సంస్కృతి ఇంకా రాజమండి దరిచేరలేదని అన్నారు. ఆ ఘటన ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించినదని స్పష్టం చేశారు. మహిళలతో నృత్యాలు చేయిస్తున్నారని వచ్చిన సమాచారం దాడి చేసినట్లు తెలిపారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.రాజమండ్రి జేఎన్ రోడ్‌లో హ్యాపీ స్ట్రీట్ దగ్గరిలో ఓ స్పా సెంటర్ ఉంది. దాంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆదివారం అర్ధరాత్రి ప్రకాష్ నగర్ సీఐ బాజీలాల్ తనిఖీ చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించారు. స్పా నిర్వాహకులు, ఇద్దరు విటులను ఆరుగురు బాధిత యువతులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గుంటూరుకు చెందిన అంకెం వీరస్వామి స్పా సెంటర్ నడుపుతున్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ

**విజయవాడ :** ఏపీకి భారీగా పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల 63వేల 411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. సచివాలయంలో జరిగిన ఎస్ఐ పీబీ సమావేశంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయిఇక దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టుల్లో 9 కీలక ప్రాజెక్టుల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు. ఈ 9 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. అంటే దాదాపు 2 లక్షల 63వేల 411కు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.ఇందులో ప్రధానంగా నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్.. 6 వేల ఎకరాల విస్తీర్ణంలో 96వేల 862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతోంది. దీని ద్వారా 2వేల 400 మంది ఉపాధి లభించబోతోంది. అలాగే విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయల పెట్టుబడితో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు టీసీఎస్ ముందుకొచ్చింది. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి ఆమోద ముద్ర వేశారు. దీని ద్వారా దాదాపు 2వేల మంది ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి.పెట్టుబడిదారులంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని చెప్పొచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన రాయితీలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పాలసీ దేశాన్ని కూడా ఆకర్షిస్తోందని చెప్పొచ్చు.

## జనసేన ఆధ్వర్యంలో నిత్యవసర సరకులు అందజేత.



**పోడూరు, జనవరి 1, ప్రజాజ్యోతి న్యూస్ :** జనసేన నూతన సంవత్సరం సందర్భంగా జనసేన పార్టీ ఆద్వర్యంలో పారిశుధ్య కార్మికులకు,నిరాశ్రయులైన వారికి నిత్యావసరసర కులు అందజేశామని జనసేన పార్టీ మండల అధ్యక్షులు రావి హరీష్ బాబు అన్నారు . పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరు, రావిగొప్పు, తోటమెరక, దక్షినపాలెం కొత్తపేటలో వృద్దులకు, నిరు పేదలకు బుధవారం నిత్యావసర సరకులు అందజేశారు.ఈసందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం రోజున పారిశుధ్య కార్మికులకు నిరాశ్రయులైన వారికి నిత్యవసరసరకులు అందిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కడలి రాంబాబు, ఉపాధ్యక్షులు కె. విజయ్, కె. సురేష్, టిడిపి నాయకులు వర్ధనపు శ్రీను, జనసైనికులు నరేష్, రాంబాబు, జైరాజు, సాలెం, బాబీ, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మొదటి వార్షికోత్సవం ..... అంగరంగ వైభవంగా నిర్వహించిన టీం వ్యాలీ

ముఖ్యఅతిథిగా పెరుమళ్ళ జీవానంద రెడ్డి

భారీ కేక్ కట్ చేసిన వ్యాలీ గ్రీన్ టీం

ఆనందోత్సవంలో మహిళలు అంబరాన్నంటిన సంబరాలు







**గుంతకల్లు జనవరి 1 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** మహిళల సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం మహిళలకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకలను పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామం ఎన్ హెచ్ 44 హైవే నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మొదటి వార్షికోత్సవ వేడుకను వ్యాలీ గ్రీన్ గార్మెంట్ టీం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పెరుమాళ్ళ జీవానంద రెడ్డి విచ్చేసి జీవానంద రెడ్డి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాలీ పరిశ్రమలో మహిళలు ఆటపాటలు చాలా ఉత్సాహంతో జరుపుకోవడం తో అంబరాన్నంటిన సంబరాలు.పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశారని ఇందులో ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పించామన్నారు. వంటింటికే పరిమితం కాకోకుండా వారికంటూ ఉపాధి ఉండాలని ఈ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు.చుట్టుపక్కల గ్రామాలు మరియు మండలాల నుంచి వస్తున్న మహిళలకు ఉచితంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు.ఇంకా ఎవరికైనా పరిశ్రమలో ఉద్యోగం కావాలనుకున్న వారు 9888539999 నెంబర్ని సంప్రదించాలని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి తెలిపారు.

## వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మొదటి వార్షికోత్సవం ముఖ్యఅతిథిగా పెరిమాల జీవానంద రెడ్డి




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మొదటి వార్షికోత్సవం ..... అంగరంగ వైభవంగా నిర్వహించిన టీం వ్యాలీ ..... ముఖ్యఅతిథిగా పెరుమళ్ళ జీవానంద రెడ్డి ........... భారీ కేక్ కట్ చేసిన వ్యాలీ గ్రీన్ టీం ... ఆనందోత్సవంలో మహిళలు అంబరాన్నంటిన సంబరాలు.... పామిడి జనవరి01 మహిళల సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం మహిళలకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పామిడి మండలం గజరాంపల్లి గ్రామం %చీష్ట్ర% 44 హైవే నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మొదటి వార్షికోత్సవ వేడుకను వ్యాలీ గ్రీన్ గార్మెంట్ టీం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెరుమాళ్ళ జీవానంద రెడ్డి విచ్చేసి జీవానంద రెడ్డి గారి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాలీ పరిశ్రమలో మహిళలు ఆటపాటలు చాలా ఉత్సాహంతో జరుపుకోవడంతో అంబరాన్నంటిన సంబరాలు. పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశారని ఇందులో ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పించామన్నారు. వంటింటికే పరిమితం కాకోకుండా వారికంటూ ఉపాధి ఉండాలని ఈ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. చుట్టుపక్కల గ్రామాలు మరియు మండలాల నుంచి వస్తున్న మహిళలకు ఉచితంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎవరికైనా పరిశ్రమలో ఉద్యోగం కావాలనుకున్నవారు 9888539999 నెంబర్ని సంప్రదించాలని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు తెలిపారు.

# జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి





**జనజాతరను తలపించిన పరిటాల వారి నివాసంలి**

**నూతన సంవత్సరం వేళ శుభాకాంక్షలు వెల్లువ**

**జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు**

**ఇటు వెంకటాపురం అటు అనంతపురంలో సందడి వాతావరణం**

**అనంతపురం జనవరి 1 :** అనంతపురం జిల్లాలో రాప్తాడు ధర్మవరం నియోజకవర్గం ప్రజలందరూ నూతన సంవత్సరంలోసుఖ సంతోషాలతో ఉండాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భం వేళ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నివాసం జన జాతరను తలపించింది. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం వెంకటాపురంలోని ఇంటితోపాటు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వేలాదిగా జనం తరలి రావడంతో ఒక జాతర కనిపించింది. ఉదయం 7గంటల నుంచి 10 గంటల వరకు ఆమె వెంకటాపురంలో అభిమానులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ముందుగా నివాసంలో తర్వాత ఇలవేల్పు యల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో అనంతరం పరిటాల ఘాట్ వద్ద నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాప్తాడు, ధర్మవరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు అభిమానులను ఆమె ఆప్యాయంగా పలుకరించారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పూలహారాలు, బొకేలు, స్వీట్లు, పండ్లు తీసుకొచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావడంతో అనంతపురంలోని క్యాంప్ కార్యాలయం జనసంద్రంగా మారింది. ప్రతి ఒక్కరిని ఆమె ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వందలాదిగా తరలివచ్చిన అభిమానుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరం వేళ జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఐదేళ్ల పాటు సాగిన విధ్వంస పాలన పోయి.. నూతన సంవత్సరం వేళ కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ప్రజా శ్రేయస్సు కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని.. ఈ ఏడాది మరింత సంక్షేమం, అభివృద్ధి చూస్తారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఈ ఏడాదినుంచి అభివృద్ధి పరుగులిడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# బాలికలకు మంచి విద్యాబోధన అందించాలి





**క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలి**

**విద్యతోపాటు క్రీడలపట్ల కూడాఆసక్తిని పెంపొందించాలి**

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురము, జనవరి,01:** అనంతపురం జిల్లాలోని అన్నిబాలికలు ఉత్తమ ఫలితాలు సాధించేలా మెరుగైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు.బుధవారం ఉదయం యాడికి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ ప్రసాద్ బాబు,డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి బాలికల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులను పరిశీలించి బాలికల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు.అనంతరం వైద్యులతో బాలికల ఆరోగ్య స్థితిగతులను గురించి ఆరాతీశారు.క్రమంతప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యాలయంలో గల బాలికల ఆరోగ్య స్థితిగతుల డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే చదువు పట్ల శ్రద్ధ చూపించగలరన్నారు. ప్రతి సబ్జెక్టులలోను నైపుణ్యం సాధించేలా విద్యార్థినులకు ఉత్తమ బోధన అందించాలని అధ్యాపకులకు సూచించారు. ప్రతి ఒక్కరూ పాఠాలు చక్కగా చదువుకునేలా వారిని టీచర్లు ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్రతి అంశాన్ని కూడా వివరణాత్మకంగా బోధిస్తూ, ఆ సబ్జెక్టులపై వారికి ఆసక్తి కలిగించాలన్నారు. వారు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలపై బృంద చర్చలు కూడా జరిగేలా చూడాలన్నారు. అలాగే విద్యతోపాటు క్రీడలపట్ల కూడా ఆసక్తిని పెంపొందించాలని ,అప్పుడే వారు శారీరకంగా కూడా ధృడంగా వుండగలరన్నారు. అనంతరం అధ్యాపక బృందంతో ప్రత్యేకంగా సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా హెల్త్ చెక్ అప్ లు నిర్వహించేలా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని డిఎంహెచ్వో మరియు డిఇఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి అవసరమయ్యే వాటిపై ప్రతిపాదనలు పంపాలన్నారు. అక్కడి డ్రైనేజీ సమస్యను తీర్చేందుకు 6.20 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని కమ్యూనిటీ సోక్ పిట్స్ కింద తీర్మానాన్ని చేపట్టి మండలనిధులలోనుంచి ఖర్చు చేయాలని అధికారులకుసూచించారు. అలా వీలు కాకపోతేఆర్డబ్ల్యూఎస్ శాఖ నుండి వర్క్ ఆర్డర్ తెప్పించుకొని వెంటనే అందుకు సంబంధించిన పనులను మొదలు పెట్టాలన్నారు. బాలికల చదువు, ఆరోగ్యం పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచిస్తూ వారితో కలిసి జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. నేటి దినపత్రిక సూర్య, మాట కోసం దినపత్రికలకు చెందిన కాలమాన పట్టికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక తహశిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఏవో నాగేశ్వర్ రెడ్డి, యాడికి పీహెచ్సీ డాక్టర్ పరమేశ్వర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె.నిర్మల, సూపర్వైజర్ షబ్బీర్, తాడిపత్రి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ,ఎం పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న, పి హెచ్ డబ్ల్యు సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**సింగనమల జనవరి 1:** అనంతపురం జిల్లాశింగనమల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపి వేసి 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆమె ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు చిన్న విజ్ఞప్తి చేశారు. పండ్లు, పూలహారాలు,బొకేలు, శాలువాలు తీసుకొని రాకూడదని మనవి చేశారు.వాటికి బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను తీసుకవస్తే అవి పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.

## అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా జనం**

**అనంతపురం జనవరి 1:** అనంతపురం నగరంలో నూతన సంవత్సరం వేళ ఏ దారి చూసినా అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వైపే కనిపించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే కాకుండా శ్రేయోభిలాషులు, దగ్గుపాటి అభిమానులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఇలా అన్ని వర్గాల వారు అర్బన్ కార్యాలయానికి తరలివచ్చారు. ఉదయం 6గంటలకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఇంటి వద్ద నుంచే శుభాకాంక్షల వెల్లువ ప్రారంభమైంది. ఆయన 9గంటలకు కార్యాలయానికి చేరుకోగానే.. అప్పటికే భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, వివిధ వర్గాల వారు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీ పడ్డారు. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలు, నాయకులు తెచ్చిన భారీ కేక్ ను కట్ చేశారు. ఆ తర్వాత ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. జనం ఎక్కువగా రావడంతో కాసేపు తోపులాట కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రతి ఒక్కర్నీ ఎంతో ఓపిగ్గా పలుకరిస్తూ.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్ కార్యాలయం ప్రాంగణమంతా పూల బోకేలు, పూలహారాలు, కేక్ లు, శాలువలతో నిండిపోయింది.



రాత్రి వరకు ఈ జన ప్రవాహం ఏమాత్రం తగ్గలేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తనను కలిసేందుకు ఎంతో ప్రేమగా వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మెల్యే జరుపుకుంటున్న తొలి నూతన సంవత్సర వేడుకలన్నారు. నన్ని గెలిపించిన అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. కీలకమైన వాటి విషయంలో ఇప్పటికే అడుగులు పడ్డాయన్నారు. నన్ని గెలిపించినందుకు కచ్చితంగా ఈ ఏడాది మంచి మార్పులు చూస్తారని అన్నారు. 2025సంవత్సరం ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని, విజయాల్ని ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

## టిడిపి ముస్లిం సోదరుల నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కావిటి



**కనిగిరి జనవరి 1 :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదరుల సారధ్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య కు పూలమాలలతో సన్మానించి, దుశ్శాలవతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, బూత్ ఇన్చార్జులు షేక్ ఫత్తు మస్తాన్, షేక్ సుభహాని, మాచర్ల రహిమాన్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత షేక్ చిన్న హాజీ మలన్, ముప్పర్లపాటి బాదుల్లా, షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, రఫీ, షేక్ అబ్దుల్, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిడిమామిడి విష్ణు నారాయణ సేవా కార్యక్రమం

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 1:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిడిమామిడి విష్ణు నారాయణ ఆధ్వర్యంలో. 2025 జనవరి 1వ తేదీన తల్లి నిడిమామిడి నాగవేణి జన్మదిన వేడుకల్లో భాగంగా పలు అనాధ ఆశ్రమలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అమ్మ గారైన నాగవేణి మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా. అన్నార్థుల ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు అంతే కాకా ఈ పుట్టినరోజు వేడుకలు నా జీవితంలో ఒక చేరుగని తీపి గుర్తుగా ఉంటాయి అని ఆవిడా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు. భర్త వెంకట చలపతి, కొడుకులు వీర నారాయణ స్వామి,సత్యసాయి నారాయణ, కూతురు హసీనా, కరిష్మా, విజయలక్ష్మి తదితర కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకర మని తమ బావాన్ని వ్యక్తం చేసారు...

## తగ్గనున్న భూముల ధరలు

**విజయనగరం :** ఆంధ్రప్రదేశ్‌లో భూముల విలువ పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతానికి ఏ ఏ ప్రాంతాల్లో ఎంత పెంచాలనే విషయం ప్రస్తుతానికి ప్రభుత్వం సస్పెన్స్‌లో ఉంచింది. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, రాబోయే ప్రాజెక్టురేట్లను దృష్టిలో పెట్టుకొని రేట్లు పెంచనున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెంచాల్సిన ధరలపై ప్రభుత్వం నివేదిక కోరింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని అందుకే ప్రజలపై పెద్దగా భారం వేయకుండా ఫీజుబులిటీ ఉన్న ప్రాంతాల్లోనే భూములు రేటు పెంచబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాలతో రాష్ట్ర ఖజానా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రెవెన్యూ పెంచేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇబ్బంది లేకుండా శాస్త్రియా పద్ధతిలోనే భూముల విలువల పెంచబోతున్నట్టు మంత్రి అనగాని వెల్లడించారు. అభివృద్ధి కారిడార్లు, ఇతర ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలోనే రేట్లు పెంచేందుకు మొగ్గు చూపామన్నారు. గతంలో రిజిస్ట్రేష్ రేట్లు పెంచినప్పటికీ అది శాస్త్రియంగా జరగలేదని కొన్ని ప్రాంతాల్లో భూమి రేటు కంటే రిజిస్ట్రేషన్ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. అన్నింటినీ సరి చేసి న్యాయబద్ధంగా వాల్యూ పెంచుతామన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ తగ్గే ఛాన్సు కూడా ఉందన్నారు. పెరిగిన చోట 15 నుంచి 20 శాతం మాత్రమే పెంచుతామన్నారు మంత్రి ప్రస్తుతం ఉన్న భూముల క్లాసిఫికేషన్లను మారుస్తున్నారని టాక్ నడుస్తోంది. ఏరియాను బట్టి భూమికి విలువ కట్టనున్నారు. కొత్తగా లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమిగా.. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్నవి.. వాటి వెనుక ఉున్నవి అంటు విభజించి చెప్పేవాళ్లు. ఇప్పుడు ఈ గ్రేడింగ్‌లో రెండు రకాలు వస్తాయని అంటున్నారు.

## తూర్పుగోదావరిలో రేవ్ పార్టీల కలకలం

**రాజమండ్రి, :** రేవ్ పార్టీపై సమాచారం అందడంతో.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. ఆ సమయంలో పురుషులు మద్యం సేవిస్తుండగా, మహిళలు నృత్యం చేస్తూ కనిపించారు. వెంటనే ఆ వేడుకను నిలిపివేసి, అందులో పాల్గొన్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కళ్యాణ మండపం నిర్వాకులు సత్తి బామిరెడ్డి, సత్తి రామిరెడ్డి, గుంటూరుకు చెందిన ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రంగేటి గోపాలకృష్ణ, కాకినాడకు చెందిన ముగ్గురు, రాజమండ్రికి చెందిన మరో ఇద్దరు మహిళలతో సహా నిందితులు ఉన్నారు. వీరి వద్ద మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఇందులో అందరూ డీలర్లే ఉన్నారని, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులు ఎవ్వరూ లేరని సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఏమీ దొరకలేదని వెల్లడించారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికే యువతులను ఎర వేస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరుకు చెందిన ఆర్. గోపాలకృష్ణ.. ఉమ్మడి గోదావరి జిల్లాలకు ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జక్యూటివ్‌గా పని చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాన్ని విస్తరింప చేసేందుకు.. డీలర్లను దగ్గర చేసుకుని న్యూ ఇయర్ సందర్భంగా ఈ పార్టీ పెట్టారు. డీలర్లను తీసుకొచ్చి, ఒక యువతి, నలుగురు మహిళలను రప్పించి పార్టీ ఇచ్చారు. మద్యం తాగుతూ చిందులు తొక్కారు. పోలీసులు దాడి చేయడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్.. అది రేవ్ పార్టీ కాదని అన్నారు. రేవ్ పార్టీ సంస్కృతి ఇంకా రాజమండి దరిచేరలేదని అన్నారు. ఆ ఘటన ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించినదని స్పష్టం చేశారు. మహిళలతో నృత్యాలు చేయిస్తున్నారని వచ్చిన సమాచారం దాడి చేసినట్లు తెలిపారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.రాజమండ్రి జేఎన్ రోడ్‌లో హ్యాపీ స్ట్రీట్ దగ్గరిలో ఓ స్పా సెంటర్ ఉంది. దాంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆదివారం అర్థరాత్రి ప్రకాష్ నగర్ సీఐ బాజీలాల్ తనిఖీ చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించారు. స్పా నిర్వాహకులు, ఇద్దరు విటులను ఆరుగురు బాధిత యువతులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గుంటూరుకు చెందిన అంకెం వీరస్వామి స్పా సెంటర్ నడుపుతున్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ

**విజయవాడ :** ఏపీకి భారీగా పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల 63వేల 411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. సచివాలయంలో జరిగిన ఎస్ఐ పీబీ సమావేశంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయిఇక దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టుల్లో 9 కీలక ప్రాజెక్టుల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు. ఈ 9 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. అంటే దాదాపు 2 లక్షల 63వేల 411కు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

# రాత్రిపూట పెరుగు తింటే ఏమవుతుంది..?

రాత్రిపూట పెరుగు తినడం వల్ల కలిగే లాభాలు , నష్టాలు ఇక్కడ ఉన్నాయి. పెరుగులో క్యాల్షియం, ప్రొటీన్ , ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి, కానీ అధిక కొవ్వు పదార్థాలతో పెరుగు బరువు పెరగడానికి దారితీస్తుంది. పెరుగును ఉదయం లేదా మధ్యాహ్నం తినవచ్చు. ఈ సమయంలో పెరుగు తింటే తేలికగా జీర్ణమవుతుంది. కానీ శ్వాస సమస్యలు ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకూడదు. భోజనం ముగిశాక పెరుగు లేకుంటే చాలా మందికి కడుపు నిండదు. మరికొందరు పెరుగు కాకపోతే మజ్జిగ తాగుతారు. పెరుగు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగు తినడం వల్ల కాల్షియం, విటమిన్ డి , విటమిన్ బి12 శరీరానికి సమృద్ధిగా అందుతాయి. అయితే రాత్రిపూట పెరుగు తినడం మంచిదా చెడ్డదా అని ఆలోచించారా?

రాత్రి సమయంలో, శరీరంలోని జీవక్రియ మందగిస్తుంది. ఇలాంటి సమయాల్లో జీర్ణ సమస్యలు ఉన్నవారు పెరుగు తింటే సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పెరుగులో కొవ్వు , ప్రోటీన్లు ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి సమయం పడుతుంది. కాబట్టి జీర్ణ సమస్యలున్నవారు రాత్రిపూట పెరుగు తింటే సమస్యలు పెరుగుతాయి. కాబట్టి జీర్ణ సమస్యలు ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకూడదు. దగ్గు, జలుబు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట పెరుగు తింటే అధ్వాన్నంగా ఉంటుంది. కాబట్టి రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిది. పెరుగును ఉదయం లేదా మధ్యాహ్నం తినవచ్చు. ఈ సమయంలో పెరుగు తింటే తేలికగా



జీర్ణమవుతుంది. కానీ శ్వాసకోశ సమస్యలు లేని వారు రాత్రిపూట పెరుగు తినవచ్చు. కానీ జీర్ణ సమస్యలుంటే మాత్రం తినకూడదు. ఎలాంటి సమస్య లేని వారు ఎప్పుడు కావాలంటే అప్పుడు పెరుగు తినవచ్చు. కానీ పెరుగు కొవ్వు లేకుండా ఉంటే మంచిది. అధిక బరువు తగ్గాలనుకునే వారు పెరుగు తినకూడదు. ఇందులో కొవ్వు శాతం ఎక్కువ. స్కిమ్డ్ మిల్క్‌తో తయారైన పెరుగు తినండి. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. తమ బరువును అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించే వారు స్కిమ్డ్ మిల్క్‌తో చేసిన పెరుగును కూడా తీసుకోవాలి. ఇలా పెరుగు తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పెరుగు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. కాబట్టి మధ్యాహ్నం పూట తినడం మంచిది. పెరుగు తినడం వల్ల జీర్ణవ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాకు మేలు జరుగుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పెరుగులో క్యాల్షియం, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నిర్మాణంలో సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా మార్చుతుంది. శిరోజాలను రక్షిస్తుంది. అందువల్ల పెరుగులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

# షుగర్ కంట్రోల్ కావాలంటే!



షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే ఖచ్చితంగా ఆహారాన్ని తక్కువగా తీసుకోవాలి. సిట్రిక్ యాసిడ్ ఉండే ఫుడ్స్ తీసుకుంటే డయాబెటీస్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇప్పుడు చెప్పే ఈ డ్రింక్ తాగడం వల్ల మధుహేహం కంట్రోల్ అవుతుంది. ఉదయం, సాయంత్రం ఓ గ్లాస్ తాగితే చాలు.. ఈ మధ్య కాలంలో అందరూ బాధ పడే సమస్యల్లో షుగర్ వ్యాధి కూడా ఒకటి. ఇండియా మరింతగా డయాబెటీస్ విజృంభిస్తోంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. మధుమేహం ఒక్కసారి వచ్చిందంటే జీవితాంతం బాధ పడుతూ ఉండాలి. దీనికి ఇంకా సరైన మెడిసిన్ లేదు కాబట్టి..ఆహారంతోనే కంట్రోల్ చేసుకుంటూ ఉండాలి. ఒక్కసారి పట్టించుకోకపోయినా సరే షుగర్ లెవల్స్ అమాంతంగా పెరిగిపోతాయి. షుగర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణం ఆహారపు అలవాట్లే. కాబట్టి ముందు నుంచే తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గించడంలో చియా సీడ్స్ ఎంతగానో హెల్ప్ చేస్తాయి. అలాగే నిమ్మరసం కూడా డయాబెటీస్‌ని తగ్గిస్తుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.ఇవి షుగర్ లెవల్స్ తగ్గించడంలో ఎంతగానో హెల్ప్ చేస్తాయి. నిమ్మరసంలో చియా సీడ్స్, తేనె కలిపి ఉదయాన్నే తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గించడంలో సహాయ పడుతుంది.ఇవి శరీరంలో జీవక్రియ రేటును పెంచుతాయి. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. కాబట్టి తక్కువగా తింటారు. దీంతో షుగర్ లెవల్స్ అనేవి ఎక్కువగా పెరగవు. ఈ డ్రింక్ ఉదయం, సాయంత్రం ఓ గ్లాస్ తాగితే చాలా మంచిది.

# పసుపు కలిపిన పాలు ఆరోగ్యానికి మంచిదే



పసుపు ఆరోగ్యానికి చేసే మేలు అంతాఇంతా కాదు. ఎన్నో రోగాల నుంచి కాపాడుతుంది. ముఖ్యంగా చల్లని వాతావరణంలో వైరల్ ఇన్ ఫెక్షన్ల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చిటికెడు పసుపు పాలల్లో కలిపి రోజూ రాత్రి పూట తాగితే ఆరోగ్యాన్ని రక్షణ కవచంలా కాపాడుతుంది. అయితే కొందరికి మాత్రం పసుపు కలిపిన పాలు విషయంతో సమానం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే పసుపును ఆహారంలో తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని మన పూర్వీకులు సైతం చెబుతున్నారు. కానీ అలెర్జీ సమస్యలు ఉంటే, పసుపుకు దూరంగా ఉండాలట. లేదంటే చర్మ సంబంధిత సమస్యలు, కడుపునొప్పి రావచ్చు. పసుపులో కర్కుమిన్ చాలా ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి గోల్డెన్ మిల్క్ ఎంతో ఉపయోగపడతాయి. అదేనండీ పసుపు కలిపిన పాలు. అయితే ఇవి తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతే దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. పసుపు కలిపిన పాలు గ్యాస్, ఉబ్బరం, అతిసారం, వికారం, కడుపు నొప్పి, యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణం కావచ్చు. కడుపునొప్పి లేదా జీర్ణ సమస్యలు ఉన్నవారు పసుపు కలిపిన పాలు తాగితే ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయి. పసుపు పాలు దద్దుర్లు, దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అలెర్జీ ప్రతిచర్యలకు కారణం కావచ్చు. మీరు ఈ లక్షణాలు ఉండే పసుపు పాలు తాగడం మానేసి, వైద్యుడిని సంప్రదించడం మంచిది. పసుపు పిత్తాశయ రాళ్ల సమస్యలను తీవ్రతరం చేస్తుంది. పిత్తాశయ రాళ్లు ఉన్నవారికి సమస్యలను కలిగిస్తుంది. కాలేయ సమస్యలు ఉన్నవారికి పసుపు పాలు దానిని మరింత తీవ్రతరం చేస్తాయి. గర్భిణీ, పాలిచ్చే స్త్రీలు పసుపు సప్లిమెంట్లకు దూరంగా ఉండాలి. ఎందుకంటే అవి గర్భాశయ సంకోచాలను ప్రేరేపిస్తాయి. 450 ఎస్త్ర లేదా అంతకంటే ఎక్కువ మోతాదులో ఉన్న కర్కుమిన్ తీసుకుంటే కొందరిలో తలనొప్పి, మైకం లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి పసుపు ఆరోగ్యానికి మంచిదే. అయితే దీనిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే పైన చెప్పిన సమస్యలున్నవారు అసలు పసుపు తీసుకోకపోవడమే మంచిది.

# ఖర్జూరం ఆరోగ్యానికి మంచిదే..



ఖర్జూరాలను పరిమితి కంటే ఎక్కువగా తినడం వల్ల చాలా మంది సల్ఫైడ్‌లను కలిగి ఉంటారు.. ఇది చాలా మందికి కళ్ళు దురద, చర్మంపై దురద వంటి సమస్యలను ఎదుర్కొవాల్సి ఉంటుంది.. ఖర్జూరాలు రుచికరమైన.. ఆరోగ్యానికి మేలు చేసే పండు అయినప్పటికీ.. కొంతమంది ఆరోగ్యానికి మంచిది కాదని పేర్కొంటున్నారు. ఖర్జూరం చాలా పోషకమైన పండు. ఖర్జూరం చాలా రుచిగా ఉండటంతోపాటు.. శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.. ఖర్జూరం తినడం వల్ల శరీరానికి కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా లభిస్తాయి.. కేలరీలు, ఫైబర్, విటమిన్ దీ6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తుంది. అయితే.. ఖర్జూరంలో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దీనిని తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. దీని కారణంగా ప్రతి ఒక్కరూ వాటిని తినలేరు. కొంతమంది ఖర్జూరాలను అధికంగా తీసుకుంటే.. అది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఖర్జూరాలను పరిమితి కంటే ఎక్కువగా తినడం వల్ల చాలా మంది సల్ఫైడ్‌లను కలిగి ఉంటుంది.. ఇది చాలా మందికి కళ్ళు దురద, చర్మంపై దురద వంటి సమస్యలను కలిగిస్తుంది. టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖర్జూరాలు గొప్ప డెజర్ట్ ఎంపిక.. కానీ మీరు వాటిని ఎక్కువగా తింటే.. మీరు హైపోగ్లైసీమియా వంటి వాటి బారిన పడొచ్చు.. అందుకే వీటిని పరిమిత పరిమాణంలో తినడం మంచి ఎంపిక.. ఖర్జూరంలో మంచి మొత్తంలో కేలరీలు ఉంటాయి.. మీరు వాటిని బరువు తగ్గడానికి తినాలనుకుంటే, అవి అంత ప్రభావవంతంగా ఉండవు. కాబట్టి వీటికి బదులుగా ఇతర పండ్లు తినండి.. ఖర్జూరం పరిమితికి మించి తినడం వల్ల అలర్జీ వస్తుంది. చాలా మంది కళ్ళు దురద, ఎర్రటి కళ్ళు, దురద వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# చేతులతో తినడం వల్ల ఆరోగ్యమా?



మనం చేతులతో భోజనం చేస్తే నోటిలో, పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఆహారాన్ని చేతులతో తినే సంప్రదాయం ఇప్పటికీ చాలా చోట్ల కనిపిస్తుంది. అయితే చేతులతో తినడం అలవాటు మాత్రమే కాదండోయ్..! ఆయుర్వేదం ప్రకారం.. అది మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని మీకు తెలుసా? ఈ పద్ధతి ఆహార రుచిని పెంచడమే కాకుండా మన ఇంద్రియాలన్నీ చైతన్యవంతం చేస్తుంది. చేతులతో ఆహారం తినడం వల్ల కలిగే ఏకైక ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మనం ఆహారాన్ని మన చేతులతో తిన్నప్పుడు మన చేతులు ఆహారంతో కలుస్తాయి. ఈ ప్రక్రియలో మన చర్మం నుండి కొన్ని ఎంజైములు విడుదలవుతాయి. ఈ ఎంజైములు జీర్ణక్రియకు సహాయపడతాయి. ఈ ఎంజైములు చురుగ్గా ఉన్నప్పుడు మన కడుపులో ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. దీని వల్ల అజీర్ణం లేదా ఇతర కడుపు సమస్యలు రావు. ఇలా చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. మనం చేతులతో తినేటప్పుడు వేళ్లు ఉపయోగిస్తాం. ఇలా చేయటం వలన చేతుల్లో రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని దృఢత్వాన్ని (కీళ్లలో నొప్పి లేదా అలసట) తగ్గిస్తుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చేతులతో తిన్నప్పుడు ఆహారం గ్లైసెమిక్ సూచిక (ఇది చక్కెర స్థాయిలను పెంచుతుంది) తగ్గిస్తుంది. అంటే తిన్న తర్వాత బ్లడ్ షుగర్ లెవెల్ నెమ్మదిగా పెరిగి మధుమేహం వంటి సమస్యలను నివారిస్తుంది. మనం చేతులతో భోజనం చేస్తే నోటిలో, పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ బాక్టీరియా శరీరంలోని ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. మనస్తత్వశాస్త్రం ప్రకారం.. చేతులతో ఆహారాన్ని తినడం ద్వారా మన శరీరం ఆకలి గురించి మనకు నిజమైన అవగాహన వస్తుంది. అలాగే భోజనం నిదానంగా చేస్తాం. మనం ఎక్కువ తినాలా వద్దా అని తెలుసుకోవడానికి ఇది సహాయపడుతుంది. ఇది అతిగా తినకుండా మన బరువును అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

# బిజినెస్

## రిలయన్స్ కెజి చమురుకు ప్రీమియం ధర



రిలయన్స్ ఇండిస్ట్రీస్ కెజి బేసిన్‌లో ఉత్పత్తి చేసే ముడి చమురుకు ప్రీమియం ధరను డిమాండ్ చేస్తోంది. ఇందుకోసం బిడ్లను అహ్వానిస్తోంది. దీంతో బిడ్డర్లు అంతర్జాతీయ బెంచ్‌మార్క్ కన్నా కనీసం 3.5 డాలర్లు అధికంగా కోట్ చేయాల్సి ఉంటుంది. 2025 జనవరి 24 నాటికి బిడ్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. 2025 ఏప్రిల్ నుంచి 2026 ఫిబ్రవరి వరకు ప్రతి నెలా ఉత్పత్తి చేసే 17,600 బ్యారెళ్ల ఆయిల్ విక్రయం కోసం తాజాగా బిడ్లను ఆహ్వానించింది. ప్రస్తుతం క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 73.5 డాలర్లుగా ఉంది. టెండరు ప్రకటన ప్రకారం దీనికి 1.5 డాలర్ల ప్రీమియంతో పాటు బ్యారెల్‌కు కనీసం 2 డాలర్లు అధికంగా బిడ్డర్లు కోట్ చేయాల్సి ఉంటుంది. తూర్పు గోదావరి జిల్లాలోని గాడిమొగ నుంచి ఈ ఆయిల్‌ను రిలయన్స్ సరఫరా చేస్తుంది. కెజి బేసిన్‌లో రిలయన్స్‌కు 66.67 శాతం, బ్రిటిష్ పెట్రోలియంకు 33.33 శాతం చొప్పున వాటాలున్నాయి.

## గతేడాది మార్కెట్‌లో 8 శాతం రాబడులు





**ముంబయి :** గతేడాది 2024లో భారత స్టాక్ మార్కెట్లు 8 శాతంగా పైగా రాబడులను అందించాయి. సెన్సెక్స్ 5,898.75 పాయింట్లు లేదా 8.16 శాతం పెరిగింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 1,913 పాయింట్లు లేదా 8.80 శాతం లాభపడింది. సెప్టెంబర్ 27న సెన్సెక్స్ రికార్డ్ స్థాయిలో 85,978 మార్క్‌ను తాకాగా.. నిఫ్టీ 26,277 గరిష్ట స్థాయిని నమోదు చేసింది. ఏడాది చివరి రోజు మంగళవారం స్వల్ప నష్టాలను చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఐటితోపాటు కొన్ని బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 109.12 పాయింట్ల నష్టంతో 78,139కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 0.10 పాయింట్లు తగ్గి 23,644.80 వద్ద ముగిసింది. ఇంతక్రితం సోమవారం సెషన్‌లో సెన్సెక్స్ 450 పాయింట్లు, నిఫ్టీ 168 పాయింట్ల చొప్పున పతనమయ్యాయి. అదానీ విల్మార్ నుంచి అదానీ గ్రూప్ వైదొలుగుతున్నట్లు ప్రకటించడంతో మంగళవారం ఇంట్రాడేలో అదానీ విల్మార్ షేర్లు దాదాపు ఎనిమిది శాతం పతనమైంది. బిఎస్ఇలో తుదకు 6.45 శాతం నష్టంతో రూ.308.25 వద్ద ముగిసింది. ఈ ఎఫ్ఎంసిజి జాయింట్ వెంచర్ అదానీ విల్మార్ నుంచి వైదొలుగుతున్నట్లు సోమవారం అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# పెరిగిన బంగారం రుణ ఎన్‌పిఎలు



దేశ ఆర్థిక వ్యవస్థ మందగించడం, ఆదాయాలు తగ్గడం, అప్పులు పెరగడంతో బంగారం రుణాల్లో భారీగా మొండి బాకీలు పెరుగుతున్నాయి. మరోవైపు తాకట్టు పెట్టిన బంగారం వేలానికి వస్తోంది. గతేడాది 2024 ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకులు, బ్యాంకింగేతర విత్త సంస్థ (ఎన్‌బిఎఫ్‌సి)ల పసిడి రుణాల నిరర్థక ఆస్తులు 30 శాతం ఎగిసి రూ.6,696 కోట్లకు చేరాయి. ఇంతక్రితం మార్చి ముగింపు నాటికి రూ.5,149 కోట్ల నిరర్థక ఆస్తులు చోటు చేసుకున్నాయి. ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. 2022-23లో బంగారం రుణాల జారీలో 14.6 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు సమాచార హక్కు చట్టం కింద ఆర్‌బిఐ ఇచ్చిన వివరాల మేరకు.. 2024 జూన్ ముగింపు నాటికి వాణిజ్య బ్యాంక్‌ల బంగారం రుణాల ఎన్‌పిఎలు రూ.2,445 కోట్లకు చేరాయి. 2024 మార్చి నాటికి రూ.1,513 కోట్ల ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో ఎన్‌బిఎఫ్‌సిల పసిడి రుణ ఎన్‌పిఎలు 3,636 కోట్లుగా ఉండగా.. జూన్ ముగింపు నాటికి రూ.2,445 కోట్లకు చేరాయి. బంగారం రుణాలు తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలం కావడమే ఇందుకు ప్రధాన కారణం. ఆర్థిక వ్యవస్థ మందగించడం ఆదాయ స్థాయిలను ప్రభావితం చేయడంతో ఖాతాదారులు తిరిగి చెల్లించడం కష్టతరంగా మారడంతో బంగారం రుణాల డిఫాల్ట్‌లు పెరుగుతున్నాయని ఆ పరిశ్రమ వర్గాల అంచనా. బంగారం ధరలు పెరగడంతోనూ ప్రజలు ఇంటి ఖర్చులు, పాఠశాల, విద్య ఫీజులు, వైద్య అవసరాల కోసం తమ బంగారాన్ని తాకట్టు పెట్టారు. అక్టోబర్ 2024 నాటికి బ్యాంకుల్లో బంగారం రుణాలు రూ.1,54,282 కోట్లకు పెరిగాయి. మార్చి 2024 నాటికి రూ.1,02,562 కోట్లుగా నమోదయ్యాయి. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిల బంగారు రుణ పుస్తకం కలిపి రూ.3 లక్షల కోట్ల మార్కును దాటినట్లు అంచనా. గడిచిన ఏడాది 2024లో బంగారం ధరలు 23 శాతం పెరిగాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యాక జాతీయంగా, అంతర్జాతీయంగా బంగారం ధరలు కొంత దిగి వచ్చాయి. 2025లో తులం బంగారం ధర రూ.90 వేలకు చేరుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక రంగంలో ఒడిదొడుకులు ఇలాగే కొనసాగడంతోపాటు అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం వంటి కారణాలతో 2025లో దేశీయ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.85 వేల నుంచి రూ.90 వేల వరకూ చేరొచ్చని అంచనా. ప్రస్తుతం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.79,350గా ఉంది. 2024 జనవరి ఒకటో తేదీన తులం బంగారం ధర రూ.63,870 పలికింది. నాటి నుంచి ఇప్పటి వరకూ బంగారం ధర 23 శాతం పెరిగింది. అక్టోబర్ 30న తులం బంగారం ధర రూ.82,400కి చేరి జీవిత కాల గరిష్టాన్ని తాకింది.

# ఆన్‌లైన్ మనీ ట్రాన్స్‌ఫర్..
# ఏప్రిల్ 1, 2025 నుంచి కొత్త నిబంధనలు..



ఆన్‌లైన్ మనీ ట్రాన్‌ఫర్‌ను మరింత పటిష్టం చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరికొత్త నిబంధనలను అమల్లోకి తీసుకురాబోతోంది. ఏప్రిల్ 1, 2025 నాటికి నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్, ఆన్‌లైన్ మనీ ట్రాన్‌ఫం ను మరింత పటిష్టం చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరికొత్త నిబంధనలను అమల్లోకి తీసుకురాబోతోంది. ఏప్రిల్ 1, 2025 నాటికి నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్‌ను ఉపయోగించే అన్ని బ్యాంకులు ఈ కొత్త నిబంధనలను ఫాలో కావాల్సి ఉంటుంది. నిధుల బదిలీలో పొరపాట్లను నివారించడానికి, మోసాలను అరికట్టడం కోసం లబ్ధిదారుల ఖాతా పేరును ధ్రువీకరించే సదుపాయాన్ని తీసుకురాబోతున్నట్లు ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ కొత్త సదుపాయం ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసే వ్యక్తి లబ్ధిదారుల పేరును తెలుసుకునే వీలు కలుగుతుంది. చెల్లింపుదారు నమోదు చేసిన ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఆధారంగా, లబ్ధిదారుని బ్యాంక్ సీబీఎస్ నుంచి ఖాతాదారుడి పేరు బదిలీ చేసే వ్యక్తికి ఈ పేరు కనిపిస్తుంది. ఆ పేరు సరైనదేనని ధ్రువీకరించుకున్న తర్వాత చెల్లింపుదారుడు ట్రాన్సాక్షన్‌ను పూర్తి చేయవచ్చు. ఒకవేళ లబ్ధిదారుడి పేరు కనిపించకపోతే, ఆ ట్రాన్సాక్షన్ చేయాలా? వద్దా? అనేది చెల్లింపుదారుడి ఇష్టం. ఎలాంటి ఛార్జీలు లేకుండానే కస్టమర్లకు ఈ సేవను అందిస్తామని ఆర్బీఐ స్పష్టం చేసింది. కస్టమర్ల గోప్యతను దృష్టిలో ఉంచుకుని, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ సదుపాయానికి సంబంధించిన ఎలాంటి డేటాను నిల్వ చేయదు. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను మరింత సురక్షితమైన, వినియోగదారు-స్నేహపూర్వకంగా మార్చడానికి ఆర్బీఐ ఈ ముఖ్యమైన చొరవ తీసుకుంటోంది. ఇది ఫండ్ ట్రాన్స్‌ఫర్‌లో తప్పులను తగ్గించడమే కాకుండా, కస్టమర్ విశ్వాసాన్ని కూడా పెంచుతుంది. ఒకవేళ ట్రాన్సాక్షన్ సంబంధిత వివాదాలు తలెత్తినప్పుడు, చెల్లింపుదారు బ్యాంక్, లబ్ధిదారుడి బ్యాంక్ వివాదాన్ని ప్రత్యేక లుకప్ రిఫరెన్స్ నంబర్, సంబంధిత లాగ్‌లను ఉపయోగించి పరిష్కరిస్తారని కూడా ఆర్బీఐ తెలిపింది.

# రోహిత్- గంభీర్‌తో బీసీసీఐ సమావేశం



ఈ సిరీస్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్‌తో చర్చలు ఉండవచ్చు. చీఫ్ సెలక్టర్ ఆస్ట్రేలియాలో ఉండి గంభీర్, రోహిత్‌లతో మాట్లాడినప్పటికీ అతను సిరీస్ మధ్యలో ఎటువంటి నిర్ణయానికి రాలేదని నివేదిక స్పష్టం చేసింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ సిరీస్ ఉత్కంఠగా కొనసాగుతోంది. నాలుగు మ్యాచ్‌ల తర్వాత టీమిండియా 1-2తో సిరీస్‌లో వెనుకంజలో ఉంది. ఈ మొత్తం సిరీస్‌లో సీనియర్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు భారీ స్కోరు సాధిస్తారని అంచనా వేసినా అది జరగలేదు. జట్టు ఇప్పుడు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోవాల్సి వస్తోందని క్రీడా పండితులు అంచనా వేస్తున్నారు. దీంతో రోహిత్, కోహ్లిపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విరాట్-రోహిత్ మాత్రమే కాదు.. ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పాత్రపై కూడా ప్రశ్నల వర్షం కురుస్తోంది. అయితే సిడ్నీ ఐదో టెస్టుకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్, గంభీర్‌లతో బీసీసీఐ సమావేశం నిర్వహించవచ్చని తెలుస్తోంది. భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా చేరుకున్నట్లు కూడా చెబుతున్నారు. కెప్టెన్సీ, రిటైర్‌మెంట్‌కు సంబంధించి రోహిత్-అగార్కర్‌కు మధ్య చర్చలు జరిగాయని ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు న్యూజిలాండ్‌పై 6 ఇన్నింగ్స్‌లలో 91 పరుగులు మాత్రమే చేశాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో 42 పరుగులు సాధించాడు. గత 15 ఇన్నింగ్స్‌లలో అతని టెస్ట్ పరుగుల సంఖ్య 164 మాత్రమే. ఇందులో రోహిత్ సగటు 11 కంటే తక్కువ. తాజాగా క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఈ సిరీస్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్‌తో చర్చలు ఉండవచ్చు. చీఫ్ సెలక్టర్ ఆస్ట్రేలియాలో ఉండి గంభీర్, రోహిత్‌లతో మాట్లాడినప్పటికీ అతను సిరీస్ మధ్యలో ఎటువంటి నిర్ణయానికి రాలేదని నివేదిక స్పష్టం చేసింది. రోహిత్ కావాలంటే సిడ్నీ టెస్టు మ్యాచ్‌కు దూరంగా ఉండొచ్చు. అయితే దీని పరిధి తక్కువ. జనవరి 3 నుంచి ప్రారంభం కానున్న చివరి టెస్టు మ్యాచ్‌లో అతను జట్టుకు నాయకత్వం వహించబోతున్నాడు. తాను ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదని నాలుగో టెస్టు మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో చెప్పాడు. కాగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయన ప్రస్థానం ప్రారంభం నుంచి భారత్‌కు ఓటమిపై ఓటమి ఎదురవుతోంది. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ అయినా లేదా స్వదేశంలో న్యూజిలాండ్‌పై క్లీన్‌స్వీప్ అయినా ఇప్పుడు దీ+ులో 2-1తో వెనుకబడి ఉన్నా ఈ జోడీ మంచిగా పని చేయడం లేదని నిరూపిస్తోంది.

# స్పోర్ట్స్

## అగార్కర్- గంభీర్ మధ్య రిలేషన్ సరిగ్గా లేదా?



ఛతేశ్వర్ పుజారా టీమిండియా తరపున 100 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అతను చివరిసారిగా 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా తరపున ఆడాడు. పుజారా ఎల్లప్పుడూ ఆస్ట్రేలియా పర్యటనలో మంచి ప్రదర్శన ఇచ్చాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25 భారతదేశం, ఆస్ట్రేలియా మధ్య జరుగుతుంది. ఇందులో చివరి అంటే 5వ మ్యాచ్ జనవరి 3 నుండి సిడ్నీలో జరుగుతుంది. అయితే అంతకుముందే ఓ వార్త బయటకు వచ్చింది. నిజానికి టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, బీసీసీఐ సెలక్టర్ అగార్కర్ మధ్య సంబంధాలు సరిగా లేవని కథనాలు వస్తున్నాయి. పుజారాకు సంబంధించిన విషయంలో ఈ ఇద్దరి మధ్య వివాదం కూడా వచ్చినట్లు సమాచారం. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 కోసం టీమ్ ఇండియాలో ఛతేశ్వర్ పుజారాను చేర్చుకోవాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కోరాడు. కానీ బీసీసీఐ సెలక్టర్లు గంభీర్ మాట వినలేదు. పుజారాను జట్టులో భాగం చేయలేదు. పెర్త్ టెస్టు తర్వాత పుజారాను టీమ్ ఇండియాలో చేర్చుకోవడంపై గంభీర్ మాట్లాడినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఛెతేశ్వర్ పుజారా గైర్హాజరీలో పుజారాను జట్టులోకి తీసుకోనందుకు ఆస్ట్రేలియా బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ సంతోషం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. పుజారా ఇక్కడ లేకపోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పాడు. జట్టు కష్ట సమయంలో ఉన్నప్పుడు పుజారా ఎన్నో స్లారు నిలకడగా రాణించాడు. అంతేకాకుండా అతను గత ఆస్ట్రేలియా టూర్‌లో చాలా మంచి ప్రదర్శన చేశాడు. ఛతేశ్వర్ పుజారా టీమిండియా తరపున 100 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అతను చివరిసారిగా 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా తరపున ఆడాడు. పుజారా ఎల్లప్పుడూ ఆస్ట్రేలియా పర్యటనలో మంచి ప్రదర్శన ఇచ్చాడు. పుజారా 2018-19 సంవత్సరం బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో 1258 బంతులు ఆడి 521 పరుగులు చేశాడు. 2020-21లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్- గవాస్కర్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ముందంజలో ఉంది. సిరీస్‌లోని నాల్గవ టెస్ట్ మ్యాచ్ మెల్‌బోర్న్‌లో ఆసీస్ జట్టు 184 పరుగుల తేడాతో టీమిండియాపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా ఆస్ట్రేలియా సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. అంతేకాకుండా వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు రెండో పోటీదారుగా నిలిచింది. జనవరి 3 నుంచి జరిగి సిడ్నీ టెస్టులో టీమిండియా గెలవకుంటే సిరీస్ ఆసీస్ కైవసం అవుతుంది.

# భరత్, హెబ్బర్ సెంచరీలు




విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ లో ఆంధ్ర జట్టు హవా కొనసాగుతోంది. మంగళవారం జరిగిన గ్రూప్-బి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 10 వికెట్ల తేడాతో మేఘాలయాపై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన మేఘాలయా 48.2ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. చక్రవర్తి(101) సెంచరీకి తోడు అర్పిత్(66) అర్ధసెంచరీతో రాణించగా.. ఆంధ్ర బౌలర్లు సందీప్(5/26), మహీప్, ఆంజనేయులు రెండేసి వికెట్లతో సత్తా చాటారు. ఆ లక్ష్యాన్ని ఆంధ్ర జట్టు వికెట్ కోల్పోకుండా ఛేదించింది. ఓపెనర్లు హెబ్బర్(109), శ్రీకర్ భరత్(107) సెంచరీలతో రాణించి మ్యాచ్‌ను ముగించారు. ఈ గెలుపుతో గ్రూప్-బిలో ఐదు మ్యాచ్‌లు ముగిసేసరికి ఆంధ్ర జట్టు 16పాయింట్లతో 2వ స్థానంలో ఉంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మరో లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు కర్ణాటకపై భారీ లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్-సిలో భాగంగా రైల్వే గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో కర్ణాటక నిర్దేశించిన 321పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు మరో రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. తొలుత కర్ణాటక జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 320పరుగులు చేసింది. మయాంక్ అగర్వాల్(124) వరుసగా మూడో శతకంతో మెరిసాడు. రవి చరణ్(80) అర్ధసెంచరీతో రాణించాడు. ఇక హైదరాబాద్ జట్టులో వరుణ్ గౌడ్(109నాటౌట్), తిలక్ వర్మ(99) బ్యాటింగ్‌లో రాణించి మ్యాచ్‌ను ముగించాడు. ఈ గెలుపుతో గ్రూప్-సిలో హైదరాబాద్ జట్టు 5 మ్యాచ్‌లు ముగిసేసరికి 12పాయింట్లతో 6వ స్థానంలో ఉంది.




# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ టైం ఫిక్స్

రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయంరానే వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా జనవరి 02 సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.



# ఎట్టకేలకు పట్టాలెక్కుతున్న రాజమౌళి-మహేశ్ ప్రాజెక్ట్.!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. %యూవీదీ%29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను




## పవన్ ఫ్యాన్స్‌కు న్యూ ఇయర్ గిఫ్ట్..

# 'హరిహర వీరమల్లు' నుంచి ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి'

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇందులో భాగంగానే నూతన సంవత్సరం కానుకగా హరిహర వీరమల్లు నుండి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను జనవరి 06న ఉదయం 9 గంటల 6 నిమిషాలకి విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# విడుదల తేదీ ప్రకటించిన సుకుమార్ కుమార్తె అవార్డు విన్నింగ్ మూవీ.!

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్, శ్రీమతి తబితా సుకుమార్ దంపతుల కుమార్తె సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు ఈ సినిమా ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయి. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, శేష సింధు రావులు నిర్మాతలు. పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరించారు. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రంలో నటనకు గాను దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, దాదా సాహెబ్ ఫాల్కే, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డి అవార్డు అందుకుంది. ఇవే కాకుండా.. 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ చిత్రంగా, న్యూఢిల్లి ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరి బెస్ట్ ఫిలింగా, ఉత్త ప్రాంతీయ చిత్రంగా అవార్డులు అందుకోగా, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ల్ తో పాటు 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ జ్యూరీ ఫిలింగా గాంధీ తాత చెట్టు అవార్డులు అందుకోవడం విశేషం. ఇవి కాకుండా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ నుండి ఈ చిత్రానికి ఆహ్వానాలు అందుతున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com